వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 02, మార్చి 2026 16 పేజీలు



9లో..

# నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డిజిపి

వరంగల్ క్రైం మార్చి 1 ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్



# చెరువులను.. పూడుస్తున్నారు

2 లో..

వరంగల్ క్రైం, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో చెరువులు నాళాలు కబ్జాలకు గురౌతున్నా పట్టించుకునే నాథులు కరువయ్యారు. నగరం మునుగుతున్నా కాలనీలు జల మయం అవుతున్నా చోద్యం చూస్తున్నారే తప్పా నివారించే ప్రయత్నం చేయలేక పోతున్నారు. తాత్కాలిక సవరనలే తప్పా శాశ్వత ప్రణాళికలు చేయలేక పోతున్నారు. నాళాలు చెరువులు కబ్జాలకు అయ్యేదాకా చూసి నగరం ముంపుకు కారణం అవుతున్నారు.

పాలకులు అధికారుల నిరక్ష్యం కారణంగా అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలిసి పోతున్నాయి. అడపా దడపా అనుమతులు ఇస్తున్నారు ఆపై కొన్నిటినీ చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఆ తర్వాత హడాహుడి చేసేసరికి నష్టాల కడలిలో నగరం చేరడానికి కారణం అవుతున్నారు.

చెరువులను ఆక్రమిస్తున్న భూ కబ్జాదారులు..

ప్లాట్లను చేసి ధర్జాగా విక్రయిస్తున్న ఘనులు..

కొనుగోలు చేసి మోసపోతున్న సామాన్య ప్రజలు..

చోద్యం చూస్తున్న రెవిన్యూ, కార్పోరేషన్ అధికారులు..

నగరం ముంపుకు నాళాలు చెరువులే కబ్జాకు కారణం..

పట్టించుకోని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం అధికారులు..

**ఆగని కబ్జాలు**

నగరంలో ఎక్కడ చూసినా చెరువులు కుంటలు నాళాలు కబ్జాలకు గురవుతున్నాయని నగర ప్రజలు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాల కారణంగా పలు కాలనీలు వర్షాకాలంలో జలమయమై ఇళ్లలోకి మురికి నీరు వస్తుందని ఆవేదన చెందుతున్నారు. కుంటల్లో నాలాలపై ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మామూళ్లకు తలోగ్గుతున్నారా ప్రజా ప్రతినిధులకు భయ పడుతున్నారో తెలియదు కానీ అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకు తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టుగా వదిలేయడం చేసి ఆ తర్వాత నోటీసులు



2 లో..

# టెంపుల్ టూరిజంగా మల్లూరు అభివృద్ధి

## మంత్రి పొంగులేటి

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంత దేవాలయాలను టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఆదివారం మల్లూరు దేవాలయాన్ని మంత్రి సీతక్క, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లులతో కలిసి సందర్శించారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని



16 లో..

# అరవై ఫీట్ల రోడ్డు పనులు ప్రారంభించాలి

పొలం కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

రోడ్డు నిర్మాణానికి పార్టీలకు అతీతంగా సహకరించాలి

రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

వరంగల్ సిటీ మార్చి 1 ప్రభాతవార్త

అండర్ రైల్వేగేట్ 32, 33వ డివిజన్ ప్రాంతానికి తలమనికమైన అరవై ఫీట్ల రోడ్డు పనులు నిర్మానానికి పార్టీలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర దేవాదాయ అటవీ

# సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో అభివృద్ధి హామీలు

**స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి పొంగులేటి హామీ**

**ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమం, గృహ నిర్మాణం, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర మంత్రులు తెలిపారు. ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫేడ్ ఆవరణలో వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన నూతన సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వారి కుటుంబ సభ్యులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షుడు హుస్సేన్ మాతృమూర్తి వియోగం చెందిందన్న సమాచారంతో వారి ఇంటికి వెళ్లి హుస్సేన్ ను పరామర్శించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతులకు రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలలో సుమారు 70 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించామని, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వం ఇది. మంత్రి సీతక్క. పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి కేంద్రాలుగా మారాలని సూచించారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన సర్పంచ్‌లు పారదర్శకంగా పని చేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందన్నారు. పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పారు. స్థానిక సమస్యలను మంత్రులకు తెలిపిచిడెం. మోహన్ రావు, చిడెం. శివ. పాలెం వాగు ప్రాజెక్టుకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని, వెంకటాపురం చర్ల ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని, గ్రామాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య పెంచాలని కోరారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సమస్యలపై నాయకులు చిడెం. మోహన్ రావు, చిడెం. శివ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రి సీతకి వినతిపత్రాలు సమర్పించారు. స్థానికంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రులు హామీఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, విద్యుత్ సదుపాయాల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు, నాయకులు చిడెం. శివ, మన్యం సునీల్‌బాబు, సాయి కృష్ణ, బాలసాని వేణుగోపాల్, గార్లపాటి రవి, పల్నాటి నాగేశ్వరరావు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సీతారాముల కళ్యాణం వీక్షించడానికి సీఎం భద్రాచలం వస్తారు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అంగరంగ వైభవంగా కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశించారు. ఆదివారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి మరియు ఇతర వివిఐపీలు తప్పనిసరిగా వీక్షించడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు, రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ నెల 27 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే 28 తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి టికెట్లు అందుబాటులో ఉంచాలని, స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేసినందున ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించాలని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేయాలని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అన్ని చోట్ల గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

## చెరువులను పూడుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

కోర్టు చుట్టూ తిరగడం తప్ప అధికారులు చేసేది ఏమి ఉండదని వాపోతున్నారు. అక్రమ నిర్మాణం ఆదిలోనే నిలిపివేయక పోతే నగర ముంపును ఎవరు కాపాడలేరని ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల నిరక్ష్యం**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారుల నిరక్ష్యంతో నగరంలో నాళాలు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. చేతి వాటానికి అలవాటు పడిన కొందరు అధికారుల నిరక్ష్యంతోనే ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కట్టడాలను తొలిదశలలోనే నివారిస్తే వర్షాకాలంలో కాలనీలు ముంపు ప్రాంతానికి గురికావని సూచిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరిగే ఏరియాలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాంటి కఠిన చర్యలు తీసుకున్నప్పుడే అక్రమ నిర్మాణాలు కబ్జాలు తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఆక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తే తప్ప నగరం ముంపు నుంచి కాపాడలేమని మేధావులు నగర ప్రజలు సూచిస్తున్నారు.

## టెంపుల్ టూరిజంగా మల్లూరు అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్లూరు గుట్టపై స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత ఉందన్నారు. దశాబ్దాలుగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దర్శనానికి వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా బాసర నుంచి భద్రాచలం వరకు దేవాలయాలను టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. స్థానిక మంత్రి సూచనల మేరకు మల్లూరు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మంగపేట మండలం కేంద్రంలోని "శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి" ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో "ఉమా చంద్రశేఖర స్వామి" ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం**

**విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**

**ఖమ్మం మార్చి 1, ప్రభాతవార్త:**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు.

## ప్రభబండ్లను ప్రశాంత వాతావరణంలో తీసుకెళ్లాలి



దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త

రాభోయే కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర ప్రభబండ్లను ప్రశాంత వాతావరణంలో తీసుకెళ్లాలని రూరల్ సీఐ సాయి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో ప్రభబండ్లపై సమావేశం జరిగింది. ప్రభబండ్లు కట్టేవారు పోలీసులకు సహకరించాలన్నారు. జాగ్రత్తలు పాటించాలన్నారు. లేని యెదల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభబండ్ల డ్రైవర్ మధ్యం త్రాగి వాహనాలు నడుపవద్దన్నారు. ఎలక్ట్రిక్ వైరుకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒక బండికి మరొక బండికి దూరం పాటించాలన్నారు. ఎవరి బండి వారు వారి బండి దగ్గరనే ఉండాలన్నారు. ప్రభబండ్ల వేహికిల్ కండీషన్ ముందు రోజు చూసుకోవాలన్నారు. పోలీసు వారు సూచించిన విధంగా సహకరించాలన్నారు. కామన్ ప్రజలకు అసౌకర్యం దృష్టిలో పెట్టుకొని ఈ పై సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన ఆర్‌పిఐ నాయకులు



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పెండ్యం లక్ష్మీరామానంద్‌కు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా( ఆర్.పి.ఐ) బొజ్జతారకం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడపడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చైర్పర్సన్ పెండం రామానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పట్టణంలో పేదలందరికీ అందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో కష్టసుఖాలలో ముందుంటూ నర్సంపేట పట్టణ ప్రజలను అభివృద్ధిలో ముందు నిలబెట్టాలని ఈ సందర్భంగా చైర్మన్ దంపతులను కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎడ్ల రవిముదిరాజ్, శ్రీరాముల పైడి, గునిగంటి రమేష్, మంచాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల యజమానిపై దాడి సరైందికాదు

### -ఉపాధ్యాయ, అధ్యాపక అసోసియేషన్ ప్రతినిధులు



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్లు గోగుల ప్రభాకర్ రెడ్డి సృజనా రెడ్డిల పై, కుటుంబం సభ్యులపై భౌతిక దాడిని ఖండిస్తూ ప్రైవేట్ అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి సంఘటనకు సంబంధించిన దోషులను సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఇంకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేకూర్చగలరని అధ్యాపకుల అసోసియేషన్ తరపున తెలియజేస్తూ అసోసియేషన్ బాధిత కుటుంబానికి మద్దతు ఎల్లవేళల ఉంటాయని తెలిపారు.

## పసిపాపను చంపడం సరికాదు




దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త

నాగర్‌కర్నూల్‌లో పసిపాపను కాలితో తన్ని మృతిచెందిన సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం యువకులు కొవ్వత్తులతో ర్యాలీ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ మాట్లాడుతూ సమాజంలో పసిపాపలను చేరదీసి హక్కును చేర్చుకోవాల్సింది పోయి పసిపాపలను చంపడం హేయమైన చర్య అన్నారు. వెంటనే చంపిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక రాకేష్, కొలిపాక బుచ్చయ్య, కొలిపాక రవి, చంద్రగిరి రమేష్, కొలిపాక విక్రమ్, కోటగిరి వరుణ్, గుడికందుల రాజేష్, గుడికందుల రాజు, బూస రాజు, ఆవునూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదల వ్యతిరేక విశ్వరూపాన్ని చూపడమేనా ప్రజాపాలన



నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త

ప్రజాపాలన అంటే పేదల ఇండ్లు తొలగించడం, పసిపాప అని కూడా చూడకుండా బహుజనులపై జులుం చేస్తూ పేదల వ్యతిరేక విశ్వరూపాన్ని ప్రదర్శించడమే ప్రజాపాలన అంటారా అని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి ప్రశ్నించారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలో వైనాల వీరస్వామి అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్, చేవెళ్ళలో ఇచ్చిన దళిత డిక్లరేషన్ ,ఇందిరమ్మ రాజ్యం,ప్రజాపాలన వంటి హామీలను నమ్మి బహుజనులు ఓట్లేసి అధికారం అప్పగిస్తే, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలలో ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారూ.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశం దాహంతో ఉన్నోడికి కనపడే ఎండమావిగా బోగస్ గా మార్చారన్నారు. ఎంత పరిగెత్తినా నీళ్ళ లాగే కనపడతాయి కానీ నీళ్ళు మాత్రం అందకుండా ఎండమావి ఎలా ఆడుకొంటుందో రేవంత్ ప్రభుత్వం అలా బీసీలతో ఆడుకొంటుందన్నారు. అలాగే చేవెళ్ల డిక్లరేషన్ వలన కూడా ఎస్సీ లకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇక ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇండ్లు ఇచ్చేది పోయి ఇండ్లు కూల్చడం మాత్రమే పనిగా పెట్టుకున్నారన్నారు. హైడ్రా పేరుతో మూసీ నది ప్రక్షాళన పేరుతో ఇప్పటికే అనేక వందల ఇండ్లు కూల్చి ఆ కుటుంబాలను దిక్కు లేని వారిని చేశారన్నారు. ఈ సమావేశం ధర్మారం సాంబయ్య, వైనాలజంపయ్య, వైనాల మధు, బొద్దుల దశరథం ముత్యాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ కోసం అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంసనమరణ సభలో అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతి కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 3 దశాబ్దాలుగా పోరాటం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, అమర వీరులైన మాదిగ నాయకులకు వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను, వారి జ్ఞాపకాలను, వారి పోరాట స్మృతులను గురించి రాబోయే తరాలకు తెలియచెప్పవలసిన అవసరం మన పైన ఉన్నది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు పరికి కొర్నేల్ మాదిగ, మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు కనుకం నవీన్ మాదిగ, పొడేటి కిషోర్ మాదిగ, గూడెపు భాస్కర్ మాదిగ, కనకం శ్రీకాంత్ మాదిగ, పొడేటి పవన్ మాదిగ, బీసీ నాయకులు బత్తిని మల్లయ్య, సామల దేవేందర్, తంగెళ్ల వేణు, పున్నం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఎస్ఎల్‌సి ప్రోగ్రాం



నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రాజెక్టులతో అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగన బోయిన రవి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమానురాగాలతో మెదలాలని రోజు పాఠశాలలో జరిగే విషయాన్ని తెలుసుకోవాలని వారికి ఇచ్చిన హోంవర్క్ ను దగ్గరుండి పూర్తి చేయించే బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి మొబైల్ ఫోన్స్ వాడకం తగ్గించాలని అలాగే విద్యార్థులకు స్టూడెంట్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని, విద్యార్థులకు సంబంధించిన విషయాలను మాత్రమే మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవాలని తెలియజేశారు. అలాగే మా పాఠశాల ద్వారా విద్యార్థులకు మంచి బోధన అందుతుందో అందట్లేదు మనస్ఫూర్తిగా తెలియజేయునని పేర్కొన్నారు. విద్యార్థినికి విద్యార్థులకు కాలానికి అనుగుణంగా నడుచుకోవాలని, ఈ పోటీ ప్రపంచంలో ముందుండాలంటే తల్లిదండ్రుల సమయం అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల డైరెక్టర్ కవిత బిక్షపతి, ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్, లీడ్ కోఆర్డినేటర్ బిక్షపతి సతీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణహితం మన అందరి అభిమానం



నల్లబెల్లి, మార్చ్ 1, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన విధంగా పర్యావరణహితం మన అందరి అభిమానం కావాలని ఏడిఎంఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సీనియర్ సభ్యుడు రక్ష శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీ ఆదిత్య ఈ బైక్స్ షో రూమును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ అధిపతి, కంపెనీ ప్రమోటర్ రఘు వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వాతావరణం కల్పితం అయిపోయి మానవ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదంలో ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనుమతించి విద్యుత్ బైకులను మార్కెట్లోకి అందుబాటులోకి తెచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ పర్యావరణ హిత విద్యుత్ ద్విచక్ర వాహనాల వల్ల అనేక ప్రమాదాలను నివారించడంతోపాటు. ఆదాయము పెంచుకునే అవకాశాలు కలిగి ఉంటాయి అన్నారు. పర్యావరణ రక్షణ నిపుణులతో పరిశోధనల ద్వారా తయారు చేయబడ్డ ఈ వాహనాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంధన ఖర్చు తోపాటు పొల్యూషన్ లాంటి సమస్యలను అధిగమించేందుకే ఈ ఏ డి ఎం ఎస్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సులభ వాయిదాల పద్ధతిలో సైతం ఈ వాహనాన్ని కొనుగోలు చేసి ఆర్థిక స్వాలంబన దశగా రైతులు కుటీర పరిశ్రమ దారులు చిరు ఉద్యోగస్తులు ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ ఆర్థిక స్వాతంత్రం కార్యక్రమానికి ఈ వాహనాలు ఎంతగానో దుహదపడతాయన్నారు. అనంతరం కొనుగోలుదారులకు ఆయన చేతుల మీదుగా వాహనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గణాల బాబురావు. ప్రమోటర్లు అంకతి. కుమార్. గండు రవీందర్. స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు స్థానికులు వాహన కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసిన రజిని కుమార్

కాటారం, మార్చి 1, ప్రభాతవార్త



మాజీ శాసనసభాపతి, దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎస్ఎస్ఎస్ యువసేన




అధ్యక్షులు మామిడాల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రజిని కుమార్ రక్తదానం చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి శ్రీపాదరావు ఆశయ సాధనలో భాగంగా యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో ఎస్ఎస్ఎస్ యువసేన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శ్రీపాదరావు సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మార్గంలో నడుస్తామని ఈ సందర్భంగా యువసేన నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

## శ్రీనివాస్ కుటుంబానికి డీసీసీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం

మహాముత్తారం, మార్చి 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నల్లగుంట (మీనాజీపేట) గ్రామంలో ఇటీవల మరణించిన కంతి శ్రీనివాస్ కుటుంబాన్ని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని కలిసిన ఆయన, శ్రీనివాస్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు నగదు రూపంలో ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ పరామర్శలో స్థానిక నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వార్డు సభ్యులు కొవ్వూరు స్రవంతి లక్షి ్మ అశోక్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పింగిలి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి బొచ్చు ఎర్రయ్య, కనకనూరు సర్పంచ్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు రాజు తదితరులు పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు.



# త్వరలోనే మన ఊరి సంత ప్రారంభం

**మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్**

**గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరనున్న వైనం**

**అంగడి బజార్‌లో క్లీనింగ్ పనులు పూర్తి**

మహాదేవపూర్, మార్చి 1, ప్రభాతవార్త



గ్రామస్తుల చిరకాల స్వప్నమైన మన ఊరి సంతను అతి త్వరలోనే ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ వెల్లడించారు. ఆదివారం గ్రామ పరిధిలోని 7వ వార్డును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అంగడి బజార్ ప్రాంతంలో సంత నిర్వహణకు ఆటంకంగా ఉన్న పాత చెట్లను, పిచ్చి మొక్కలను కార్మిక సిబ్బంది సహాయంతో తొలగింపజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ ఆర్థికాభివృద్ధికి, స్థానిక రైతులు, వ్యాపారుల సౌకర్యార్థం ఈ సంతను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. సంత ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, త్వరలోనే ముహూర్తం ఖరారు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పడాల మొగలి, మహమ్మద్ బిన్ అలీ, గద్దం స్వామి, నల్ల బుగ్గ సమ్మయ్య, కొండపెల్లి రాములు, చిర్ల వంచ చంద్రశేఖర్ మరియు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మహదేవపూర్ లో సందడి చేసిన పూర్వ విద్యార్థులు

**చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న**

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు**

మహదేవపూర్, మార్చి 1, ప్రభాతవార్త




మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1972 యుపిఎస్ మరియు 1977 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో కోలాహలంగా జరిగింది. దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒక్కచోట చేరి, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహదేవపూర్ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దశాబ్దాల తర్వాత కూడా తోటి విద్యార్థులంతా ఇలా ఒకే వేదికపైకి రావడం అభినందనీయమని కొనియాడారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు తమ పాత విద్యార్థులను చూసి ఎంతో ఉద్వేగానికి లోనయ్యారు. వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను, పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు. విందు వినోదాల మధ్య సాగిన ఈ కార్యక్రమం ఫోటోలు దిగుతూ, పాత స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ ఎంతో సంతోషంగా ముగిసింది.

## మంగపేట శివాలయానికి మహర్దశ, మంత్రి వరాల జల్లు

మంగపేట మార్చి1, ప్రభాత వార్త.

మంగపేట మండలంలోని శ్రీ ఉమా చంద్ర శేఖర ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఇద్దరు కూడా హామీ ఇచ్చారు. మంగపేట పుష్కర ఘాటు అదేవిధంగా శ్రీఉమా చంద్రశేఖర దేవాల అభివృద్ధి దేవాలయానికి కల్యాణ మహోత్సవం కి కళ్యాణ మండపము అన్నీ కూడా అంగీకరించారు వారి ఆధ్వర్యంలో అతి త్వరలో కల్యాణ మండపం ప్రారంభమవుతున్నది ఈ విషయం చెప్పడానికి ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ రెడ్డి పూజారి విస్సావజ్ఝల నరేష్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ వారు, భక్తులు గ్రామంలోని ప్రజలు మంత్రుల కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు మండలంలో ఉన్న భక్తులకి స్వామివారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని చెప్పి మనస్ఫూర్తిగా కోరుకుంటున్న.

## నాయకపోడ్ యువకులకు వాలిబాల్ కిట్లు అందజేసిన కాటారపు శేఖర్

మహాదేవపూర్, మార్చి 1, ప్రభాతవార్త



ఆదివాసీ యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలనే లక్ష ్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటారపు శేఖర్ గురువారం కాళేశ్వరం గ్రామంలోని యువకులకు వాలిబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతిభావంతమైన యువకులకు క్రీడా సామగ్రిని అందించి, వారి ప్రతిభను పోషించేందుకు శ్రమించారు. కాటారపు శేఖర్ మాట్లాడుతూ..ఆదివాసీ మేధలు దేశవ్యాప్తంగా క్రీడల్లో మెరిసిపోవాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామీణ యువతకు మద్దతుగా నిలుస్తుందన్నారు. వాలిబాల్ వంటి ఆటల్లో ఆసక్తి పెంచి, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలోఇనుముల వెంకటేష్, ఇనుముల రాకేష్, మంగాయి శ్రీనివాస్, పెద్ది కిరణ్, బెల్లంకొండ రవి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, గ్రామసభ సభ్యులు, యువకులు భాగస్వాములుగా పాల్గొన్నారు.

## దేశ విదేశీయులతో రామప్పలో సండే సందడి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం అయిన రామప్పలో సందడి నెలకొంది. వేల సంఖ్యలో భక్తులు, పర్యాటకులు, విద్యార్థులు రావడంతో రామప్ప పరిసరాలు జాతరల మారాయి. భక్తుల, విద్యార్థుల, కోలాహాలంతో కళకళలాడాయి. అలాగే అమెరికా దేశానికి చెందిన క్రీస్ తోపాటు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన బిజెపి ఉపాధ్యక్షుడు గుజ్జు వెంకటేశ్వర్ రామప్పను దర్శించుకున్న వారిలో ఉన్నారు. పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్, శ్రీ రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించి ఆశీర్వచనం చేశారు. గైడ్ లు విజయకుమార్, రామప్ప దేవాలయం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజుతో పాటు దేవదాయ, పర్యాటక, పురావస్తు,శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, దశరథ్, ఉన్నారు.

## మేడారం వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మేడారం వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వంగాల సోమిరెడ్డి మాట్లాడుతూ, మా అసోసియేషన్ లో గల సభ్యుడు చల్వాయి గ్రామానికి చెందిన సత్తుభద్రయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో చనిపోవడం జరిగింది. మా వెల్డింగ్ షాప్ అసోసియేషన్ వారందరూ కలిసి భద్రయ్య కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకుల ధనుంజయ, జనరల్ సెక్రెటరీ పోగుల సాంబయ్య, కోశాధికారి దూడల రవి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**నల్లబెల్లి మార్చి 1, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులకు పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగరాజుపల్లి, ముచ్చింపుల, రంగాపూర్ గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆదివారం శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక వసతుల కల్పన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ



ఇండ్లు రాజకీయాలకు అతీతంగా నిర్మిస్తున్నామని మొదటి విడత కొంతమంది ఇండ్లు నిర్మించుకొని గృహప్రవేశం సైతం చేసుకున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకే ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం



చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వీరి వెంట ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుసుంబా రఘుపతి, నాయకులు ఎరుకల నరేష్, మాసం పెల్లి అఖిల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని లక్కీడ్రా నిర్వాహకులు అరెస్టు

**నెక్కొండ, మార్చి 1, ప్రభాతవార్త**

అనుమతి లేకుండా లక్కీ డ్రా నిర్వహిస్తున్న నిర్వాహకులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేందర్ అన్నారు. నెక్కొండ గ్రామ శివారులో ఎస్ఆర్ఆర్ టౌన్ షిప్ వెంచర్‌లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా 500 రూ. ఫ్లాటు అని, విలువైన బహుమతులు ఇస్తామని ఒక్కొక్కరి దగ్గర 500 రూ వసూళ్లకు పాల్పడుతున్న మేరుగు విజయ్, కొయ్యడ శ్రీనివాస్, జన్ను రవి, బానోతు శ్రీకాంత్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి -మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్

**నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త**



విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతులుగా ఎదగాలని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. ఆదివారం విస్డమ్ హైస్కూల్ చైర్మన్లు జాంగిర్, జావిద్‌ల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థి, విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా అదే విధంగా పాఠశాలకు నర్సంపేట పట్టణానికి మంచి పేరు వచ్చే విధంగా తయారు కావాలని, మంచి బావి భారత పౌరులుగా మారాలని ఆకాంక్షించారు, వైస్ చైర్మన్ గంధం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు మంచి చదువులు అభ్యాసించి ఉత్తమ ఫలితాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, ములుకల వినోదసాంబయ్య, వేముల సంధ్యసాంబయ్యగౌడ్, భాణాల ప్రసన్నశ్రీనివాస్ వేల్పుల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2007-08 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన వందమంది విద్యార్థులు 18ఏండ్ల తరువాత శ్రీనిది గార్డెన్‌లో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మనించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడి మృతిపట్ల పరామర్శ



**రఘునాథపల్లి, మార్చి1 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం పత్తేషాపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గందమల్ల సుధాకర్ మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ భవన నిర్మాణం గల కార్మిక సంఘంరాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య ఆదివారం భవన నిర్మాణ కార్మికులు సుధాకర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆసంఘం గ్రామ కమిటీ నుండి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య, మండల ప్రచార కార్యదర్శి చందుపట్ల సుధాకర్, గడ్డం ఆనందం, గడ్డం నరసయ్య, గిడ్డం కొమురయ్య, కన్నా లక్ష్మీనారాయణ. దాసరి యాదగిరి, చెక్క బిక్షపతి, గడ్డం యాదగిరి, చింత చంద్రమౌళి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం. గ్రేటర్ వరంగల్ ను ఆరోగ్య నగరంగా మార్చాలి.




**హన్మకొండ టౌన్‌మార్చి 01, ప్రభాతవార్త,**

:ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్ వారి సహకారంలో ఆదివారం హన్మకొండలోని రెడ్డి కాలనీ, గ్రేటర్ వరంగల్ 4 వ డివిజన్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, డెంటల్, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇండస్ ఫౌండేషన్ సభ్యులు, మెడికల్ క్యాంప్ నిర్వాహకులు క్యాతం సందీప్ కుమార్, కంజుల నితిన్ అధ్యర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్ లో 450 మందికి బీపీ, షుగర్ టెస్ట్ లు చేసి ఉచిత మందులు అందజేశారు. 150 మంది డెంటల్, సాధారణ వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీగా పేరుగాంచినప్పటికీ, ఇందులో 70 శాతం నిరుపేద ప్రజలు మురికి వాడల్లో నివాసం ఉంటారు. ఎక్కువ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలే నివాసం ఉంటారు. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ హాస్పిటల్ సౌకర్యాలు లేకపోవడం, ప్రయివేటు వైద్యం చేసుకునే స్థోమత లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను దూరం చేయడానికి, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్, డాకర్ అలియాస్ డెంటల్ క్లినిక్ వారి సహకారంలో హన్మకొండలోని రెడ్డి కాలనీలో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఇదే స్ఫూర్తితో నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీలైనంతగా మెగా వైద్య శిబిరాలు పెట్టి ప్రజలకు సేవ చేయాలని ఇండస్ ఫౌండేషన్ ప్రణాళిక చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, ఇండస్ ఫౌండేషన్ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నారాయణగిరి రాజు, పేశెట్టి యాదగిరి, చింతం శ్రీను, లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గాయపడిన యువకుడికి అండగా నిలిచిన పోలీసులు

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 01**

వరంగల్ జిల్లా : రాయపర్తి మండలంలోని పెరుకవేడు గ్రామానికి చెందిన సిద్ధిక్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై కాట్రపల్లి గ్రామానికి వెళ్తుండగా కొండూరు గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని డికొట్టడంతో ఆ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక యువకులతో కలిసి క్షతగాత్రుడుని 108 సహాయంతో హాస్పిటల్ కు తరలించారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులు చూపిన చొరవకు క్షతగాత్రుడి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాదిగ అమరుల దినోత్సవం



**నర్మెట, మార్చి1 ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకోసం అసువులు బాసిన మాదిగ అమరుల దినోత్సవం నర్మెట మండలకేంద్రంలోని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీహెచ్‌పీఎస్ నాయకులు చుంచు రాజు మాట్లాడుతూ మాదిగజాతి విముక్తికోసం జాతి లక్ష్యసాధకైన ఎస్సీల వర్గీకరణ సాధించడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల లక్ష్యం చేధించడంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్నామన్నారు. వారు కలలుగన్న రాజ్యాధికారం కోసం రాబోయే రోజుల్లో సామాజిక న్యాయమే లక్ష్యంగా సమాజంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుపేద వర్గాల రాజ్యాధికారం కై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## 3 న చంద్రగ్రహణం

హన్మకొండ టౌన్ మార్చి 01, ప్రభాతవార్త,

:స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గుణ శు పూర్ణిమ మంగళవారం దివి: 03032026 రోజున పుబ్బా నక్షత్రయుక్త కేతుగ్రస్తోదయ చంద్ర గ్రహణం సంభవించచున్నది. ఇది భారతదేశంలో అన్ని ప్రాంతాలలో కనబడుతుంది. గ్రహణం స్పర్శకాలం: మధ్యాహ్నం గం 0320ని లకు, మధ్యకాలం: సాయంకాలం గం 0504ని లకు, మోక్షకాలం: సా 0645ని లకు, ఆద్యంత పుణ్యకాలం:గం++ 0320ని++లకు. గ్రహణ వేద ఉదయం గం++ 0800లకే ప్రారంభమోతుంది, కాబట్టి తేది: 0303 2026 మంగళవారం రోజున ఉదయం 0700 గంటల వరకే ఆ రోజు జరుపవలసిన పూజాదికములు నిర్వహింపబడి 0730ని లకు ఆలయ ద్వారములు మూసివేయబడతయి. గ్రహణ మోక్షానంతరం అనగా రాత్రి 0650ని లకు దేవాలయం ఆపాదమస్తకం శుద్ధిచేయబడిన పిమ్మట ఆ మరునాడు ఉదయం సూర్యోదయం తర్వాత సంప్రోక్షణాధికములు నిర్వహింపబడి పిమ్మట ఆలయ నిత్యాహ్నికం జరుపబడి భక్తుల ఆర్జిత సేవలు నిర్వహింపబడతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, వేదపాఠశాల అధ్యాపకులు శ్రీ తాతాభట్ల నరసింహశర్మలు తెలిపారు. కావున భక్తులు గమనించవలసినదిగా ఈవో రామల సునీత తెలియజేశారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

జాతీయ సైన్స్ దినోత్సవంలో నిపుణుల పిలుపు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త ,** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని మూఢనమ్మకాలపై అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచించారు. ఏటూరు నాగారంలోని ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు శాస్త్రీయ దృక్పథంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు, ములుగు వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విషయాన్ని "ఎందుకు? ఎలా?" అనే ప్రశ్నలతో పరిశీలించే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. సైన్స్ అనేది ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రక్రియలోనే అభివృద్ధి చెందిందని, విద్యార్థులు విమర్శనాత్మక ఆలోచన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న డాక్టర్ హరిసింగ్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని సూచించారు. విజ్ఞానాన్ని నిత్యజీవితంలో అన్వయించుకోవడం ద్వారా సమాజంలో చైతన్యం పెరుగుతుందని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధులు, తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తార్కిక ఆలోచన విధానాన్ని పెంపొందించుకొని మూఢ నమ్మకాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అనంతరం అతిథులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సృజన, అధ్యాపకులు దుర్గాభవాని, రజిత, రాధిక తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయాలను నిర్మించుకుందాం : గోవింద్ నాయక్

మంగపేట మార్చి1, ప్రభాతవార్త.

శ్రీ సంతుసేవాలాల్ మహారాజ్ భక్తులకు, బంజారా సోదర సోదరీమణులారా సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం కదలిరండి కలిసి రండి ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం సేవాలాల్ మహారాజ్ ఆలయాలను నిర్మించుకుందాం అని పోరిక గోవింద నాయక్ బంజారా నాయకులు అన్నారు. ములుగు జిల్లాలో శ్రీ సంతుసేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేయడం మా సమాజానికి గౌరవ కారణం, ఆధ్యాత్మిక బాధ్యతగా భావిస్తున్నాం. ఈ పవిత్ర కార్యాన్ని సమర్థవంతంగా ముందుకు తీసు కెళ్లేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించు కున్నాము. ఆలయ నిర్మాణం పారదర్శకంగా, సమన్వయంతో, వేగంగా పూర్తి కావాలంటే జిల్లావ్యాప్తంగా, మండల గ్రామ స్థాయిలలో సంతు సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీలను నిర్మించుకొని ఆలయాల నిర్మాణం కోసం కృషి చేయాలని పోరిక గోవింద నాయక్ ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం లో ఆదివారం బంజారా నాయకులతో చర్చించి విధివిధానాలను తెలియజేయడం జరిగినది. ప్రభుత్వానికి సంతు సేవాలాల్ యొక్క ప్రాముఖ్యతను వివరించి గ్రామాలలో స్థలము గుడి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం కోసం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఆయా మండలాలనుంచి బంజరా నాయకులు వినతి పత్రాలను సమ ర్పించాలి



ప్రచార కమిటీ సమాజానికి సమాచారం అందించడం, కార్యక్రమాల ప్రచారం. భక్తుల సమన్వయ కమిటీ భక్తుల సూచనలు, సహకారం సమీకరణ. ప్రతి కమిటీలో అనుభవం ఉన్న, సేవాలాల్ పై సేవాభావం కలిగిన సభ్యులను నియమిస్తాము. సమాజంలోని యువత, పెద్దలు, మహిళలు అందరూ ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనవి. మనందరం ఐక్యంగా ముందుకు వచ్చి ఆయా గ్రామాలలో శ్రీ సంతుసేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ఆలయ నిర్మాణం త్వరలోనే సాకారం చేసుకుందాం. మంగపేట మండలం కమలాపురం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి బంజారా నాయకులు హాజరై నారు జై సంతుసేవాలాల్ మహారాజ్ పోరిక గోవింద నాయక్ బంజారా నాయకులు.

## మేడారం వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మేడారం వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వంగాల సోమిరెడ్డి మాట్లాడుతూ, మా అసోసియేషన్ లో గల సభ్యుడు చల్వాయి గ్రామానికి చెందిన సత్తుభద్రయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో చనిపోవడం జరిగింది. మా వెల్డింగ్ షాప్ అసోసియేషన్ వారందరూ కలిసి భద్రయ్య కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకుల ధనుంజయ, జనరల్ సెక్రెటరీ పోగుల సాంబయ్య, కోశాధికారి దూడల రవి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

ధర్మసాగర్ మార్చి 1( ప్రభాతవార్త ):

ముప్పారం గ్రామంలో అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించేలా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై గ్రామంలో కలియ తిరిగి పంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ పై చర్చించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముప్పారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక సమీక్ష సందర్భంగా గ్రామానికి 50 ఇండ్లు మంజూరుకు సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో ముప్పారం గ్రామాన్ని ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోత్సహిస్తున్నారన్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం అర్హులైన పేదలకే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు న్యాయం దక్కేలా కృషి చేస్తామన్నారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డుల వారిగా ప్రణాళికలు సిద్ధం చేసి తాగునీటి తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రయత్నిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ తో పాటు విలేజ్ క్యాబినెట్లోని శాఖల బాధ్యులు, మాజీ ఎంపిటిసి పెద్ద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వడగండ్ల పంట నష్టపరిహారం ఎక్కడ..?

రైతులపై కాంగ్రెస్ నిర్లక్ష్యమేనన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త ,** మంగపేట, ఏటూరు నాగారం, గోవిందరావుపేట మండలాల్లో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించక పోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు విమర్శించారు. గత ఏడాది వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇప్పటికీ అంద లేదన్నారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రకటించిన పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామనివాఅ

## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

పున్నం చందర్ నేతాజీ నగర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** తల్లిదండ్రులను మించిన దైవం వేరే లేదని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఎంత చేసిన తక్కువేనని నేతాజీ నగర్ గ్రామానికి చెందిన మాజీ పంచాయతీ వార్డు సభ్యులు పున్నం చందర్ అన్నారు. ఆదివారం మీడియాతో పున్నమి చందర్ మాట్లాడుతూ కస్న నాయక్ 98, సాలమ్మ 95 మా తల్లిదండ్రులు ఇప్పటికీ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని అన్నారు. మా తల్లిదండ్రులకు మేము నలుగురం అన్నదమ్ములం ముగ్గురు కుమార్తెలు మొత్తం ఏడుగురు సంతానం ఉన్నాం. మా తల్లిదండ్రుల కోరిక మేరకు మా అన్నదమ్ములు ఆడపిల్లలు వారి పిల్లల పిల్లలు అందరం మా తండ్రి స్వగ్రామమైన గోవిందా పురంలో తల్లిదండ్రులను సన్మానిస్తూ అందరం కలుసుకోవడం జరిగిందని అన్నారు. మూడు తరాల కు చెందిన వాళ్ళం ఒకే వేదిక మీద మా తల్లిదండ్రుల కోసం కలవడం ఒక అపూర్వ కలయికగా జరిగిందన్నారు. తల్లిదండ్రులు 100 వసంతాలను పూర్తి చేసుకో బోయ సమయంలో చేసిన ఈ కార్యక్రమాన్ని చూసి సంతోషంతో ఉప్పొంగిపోయారని అన్నారు. కాగా ఈ కార్యక్రమం గ్రామస్తులను ఎంతో స్ఫూర్తిని నింపింది. పున్నం చందర్ చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు కొనియాడారు. తల్లిదండ్రులకు బువ్వ పెట్టకుండా హింసిస్తున్న కొడుకులను చూస్తున్న ఈరోజుల్లో వందమంది కుటుంబ సభ్యులు ఒక చాటు మీద చేరి నిర్వహించిన వేడుక అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళి

**శాయంపేట, మార్చి ౹,(ప్రభాతవార్త):** శాయంపేట మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని, అమరవీరుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, ఉద్యోగం, ఇల్లు స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల సదయ్య, భాస్కర్, మోహన్, కొమ్ముల విజయ్ కుమార్, గడిపే విజయ్ కుమార్, చిరంజీవి, సదానందం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి

### మంత్రి సీతక్క.



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 1:** పేదోడి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో ఆదివారం మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని , మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి

### మాలోత్ గాంధీ బాలాజీ నగర్ సర్పంచ్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ప్రజల ఆరోగ్యము మరియు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ మాలోత్ గాంధీ అన్నారు. ఆదివారం బాలాజీ నగర్ గ్రామంలో సర్పంచ్ గాంధీ మీడియాతో మాట్లాడారు. పంచాయితీ పరిధిలోని సంద్ర గూడెం మరియు బాలాజీ నగర్ గ్రామాలలో ముందుగా వీధులు శుభ్రం చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు చెత్త తీసి వేయించడంతోపాటు సైడ్ డ్రైన్ కాలువలలో పేరుకుపోయిన మట్టి పూడికను వెలికితీయడంతోపాటు తీసిన మట్టిని వెంటనే పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డులోకి తరలిస్తున్నామని అన్నారు. ఇంతకాలం ఈ వ్యవస్థ మరుగున పడటం వల్ల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. అదేవిధంగా రెండు గ్రామాలలో కూడా స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందించాలని ముమ్మరంగా కృషి చేస్తున్నానని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలతోనూ, ఎన్నారైలతోనూ, గ్రామాల్లోని ఉద్యోగులతోనూ సంప్రదింపులు జరుపుతున్నానని అన్నారు. దాతలు ఎవరైనా దత్తతకు ముందుకు వస్తే ప్రజలందరము సంఘటితంగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధిని చేయడమే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోజా , అజ్మీర సారయ్య ఐదవ వార్డ్ సభ్యులు, అజ్మీర లక్ష్మణ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### సీఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్.



**వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులకు 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల క్రమంగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం పాలకుర్తి సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వ్యతిరేకమైన జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన కార్మికులు అన్ని రకాల పనులు చేయాలని చెప్పడంతో నైపుణ్యం లేని పనులు కూడా కార్మికులతో చేయించడం వలన ప్రమాదాలను జరిగి మరణిస్తున్నారని అన్నారు. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని అన్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా కార్మికులను అదనంగా నియమించాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో పేరు నమోదు కాని కార్మికులను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంత్యక్రియల ఖర్చులు 20వేల రూపాయలకు పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో గుండ్ల నరసయ్య, మామిడి రవి, సామర్ల చిన్న సాంబయ్య, ఉడుత ఓదెలు, సత్యపాల్ రెడ్డి, అబ్దుల్, కొమురమ్మ, సాంబయ్య, స్వామి, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు వెంకటాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా పాలకుర్తి సురేష్, మండల ప్రధాన కార్యదర్శిగా ఉడుత ఓదెలు,కోశాధికారి మారేపల్లి స్వామి, ఉపాధ్యక్షులు పక్కల సాంబయ్య, సత్యపాల్ రెడ్డి, అబ్దుల్ రవుఫ్, కళ్లెపు రమేష్,నవాబు, మల్యాల కవిత, గొర్రె రాజయ్య, దైనంపల్లి చిరంజీవి, మిడిదొడ్డి రాజు చిలువేరు రవి, చీదర్ల భద్రయ్య, సతీష్, లక్ష్మణ్, బీరెల్లి తిరుపతి, గడ్డమీద కొమరమ్మ, అన్నబోయిన రవి, భద్రయ్య, జెట్టి ఓదెలు తదితరులు ఎన్నికయ్యారు.

## రైతు సమస్యల పట్ల సమిష్టిగా కృషి చేయాలి

### .ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 1:** రైతు సమస్యల పట్ల సమిష్టిగా



కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కర్ల అరుణ ఆత్మ కమిటీ చైర్మన్ గా మరియు 22 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేయగా ఆదివారం జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు .ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయ శాఖకి సంబంధించిన ఆత్మ కమిటీ నూతన పాలకవర్గానికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలియజేశారు నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు రైతుల సమస్యల పట్ల స్పందించి రైతులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న ,జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్ కంకణాల నరసయ్యకు అభినందన

### గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కంకణాల నర్సయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ మాట్లాడుతూ నరసయ్య ఆత్మ డైరెక్టర్ గా మండలానికి విశిష్టమైన సేవలు అందించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేళ్ల హరిప్రసాద్, పులుగుజ్జు వెంకన్న, గోవిందరావుపేట సర్పంచ్ లావుడ్య జోగ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ, యూత్ నాయకులు తాటి శ్రీను, మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన కొంగర అప్పారావు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క పరామర్శించినారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి సోమయ్య, సర్పంచ్ లావుడ్య జోగా నాయక్ గార్లతో పాటుగా మండల కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా,మండల,గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ విగ్రహ స్థాపన కమిటీ ఏర్పాటు

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 01**

భారత స్వాతంత్ర పోరాట వీరుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలను సాధించటానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ (ఎంల్) మాస్ లైన్(ప్రజాపందా)ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి స్థాపన కమిటీని నేడు ఎన్నుకోవటం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి హాజరై ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలపై అపారమైన ప్రేమతో తన నిండు ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడని అన్నారు.. దేశ సంపదను ఈ దేశ ప్రజలకు పంచకుండా సామ్రాజ్య వాళ్లకు జాతి కంపెనీలు దోచుకోవటాన్ని భగత్ సింగ్ స్ఫూర్తితో ఎదుర్కోవాలని అన్నారు. నేటి విద్యార్థి,యువత దేశభక్తి సామాజిక బాధ్యతలను పెంపొందిచాటానికి ప్రజాస్వామిక వాదులు అందరూ తమ వంతు కృషి సాగించాలని అన్నారు. దోపిడీ,అణచివేత,పీడనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ లాంటి దేశభక్తులు సాగించిన కృషిని కొనసాగించాలని అన్నారు.. నేడు దేశంలో జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక వివక్షతలను రూపుమాపే యువతరం ముందుకు రావాలని అన్నారు. భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఏర్పాటు అధ్యక్షుడిగా చిర్ర సూరి, ఉపాధ్యక్షులుగా భూక్య దర్గయ్య, గప్పపేట దేవేందర్,నిమ్మగడ్డ సత్యం, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా వి నరసింహారావు,మైద0పాణి సంకినేని దశరథం కోశాధికారిగా దేరావత్ వీరన్న కార్యవర్గ సభ్యులుగా అర్షం అశోక్,బోయినపల్లి అజయ్, జిల్లా రాజు,టి వెంకన్న, పీ కావ్య, బి అనూష, అల్వాల నరేష్,సింగినేని సతీష్,ఎస్ యాకయ్య, బోళ్ల రమేష్ ఎన్నికైనారు. గౌరవ సలహాదారులుగా కొత్తపల్లి రవి,ముంజంపల్లి వీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## వాగ్దేవి కళాశాల రిహాబ్ టెక్నాలజీస్ మధ్య ఒప్పందం

**మామునూర్,ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ పరిధి బొల్లి కుంట వాగ్దేవి ఇంజినీరింగ్ క ళాశాల హైదరాబాద్‌కు చెంది న రిహాబ్ టెక్నాలజీస్ మధ్య పరిశ్రమ–విద్యాసంస్థల సహ కారాన్ని బలోపేతం చేయడా నికి అధికారికంగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుది రినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా క్టర్ కే.ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ ఒప్పందం ద్వారా జ్ఞాన వినిమయం,సాంకేతిక శిక్షణ, పరిశ్రమ అనుభవం,ఇంట ర్న్‌షిప్‌లు, ప్రత్యక్ష ప్రాజెక్టులు, పరిశోధన సహాయం,విద్యా ర్థులు,అధ్యాపకుల నైపుణ్యా భివృద్ధి కార్యక్రమాలను ప్రోత్స హించడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు పేర్కొన్నారు.రిహాబ్ టెక్నాలజీస్ సీఈఓ డా. పి. శ్రీనివాస్ రెడ్డి ఇంజినీరింగ్ విద్యలో లైఫ్ సైకి ల్ అసెస్ మెంట్ ప్రాధాన్యతను వివరిం చినట్లు తెలిపారు.ఆధునిక నిర్మాణ రంగంలో నిర్మాణాల మరమ్మత్తు,రెట్రోఫిట్టింగ్ అవ సరం పెరుగుతున్న విషయా న్ని హైలైట్ చేసినట్లు పేర్కొ న్నారు.భాగస్వామ్యం ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగు ణంగా ప్రాయోగిక అభ్యాస అ వకాశాలను కల్పించడంతో పాటు సుస్థిర ఇంజినీరింగ్ పరిష్కారాలను ప్రోత్సహిస్తూ, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల వృత్తిపర నైపుణ్యాలు, పరిశ్ర మ సిద్ధత,నవీనత ను పెంపొం దించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని వివరించారు.




## పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

**మార్చి 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్ట లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ బ్రాంచ్ పి ఆర్ ఓ విజయ్ తో పాటు బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మడికొండలో నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డిజిపి

**కాజీపేట్ మార్చి01(ప్రభాత వార్త**

)వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహణలో మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారంప్రారంభించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయపాలన,సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం,అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ అయిల్ తెరితోరియల్ఇంచార్జ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి మాటు చెరువు గండివృధాగా పోతున్నా నీళ్ళు

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 1( ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని ఎల్కతుర్తి అనంతసాగర్ గ్రామం సరిహద్దుల్లో ఉన్న మాటు చెరువు గత నాలుగు నెలల కింద అకాల వర్షాలకి చెరువు కట్ట తెగిపోవడంతో చెరువులో ఉన్న నీరు వృధాగా వెళ్లిపోయాయి అనుసంధానంగా ఉన్న కల్వర్టు బ్రిడ్జిలు అకాల వర్షం వల్ల వచ్చిన నీటి ప్రవాహంలో కూలిపోవడం జరిగింది ఈ మాటు చెరువు నీరు ఆధారంగా దాదాపు 300 మంది రైతులు వారి పంట పొలాలను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు ఆనకట్ట వేయకపోతే వచ్చే వర్షాకాలానికి నీరు చెరువులో ఉండకుండా వృధాగా వెళ్లిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ , వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చొరవ తీసుకొని రైతుల గోడును పట్టించుకోని మాటు చెరువు మరమ్మత్తులు చేపట్టి తక్షణమే రైతులకు నీరు అందే విధంగా పంట పొలాలకు నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామానికి చెందిన రైతులు కడారి సురేందర్. బొజ్జ కిరణ్. ముడతల వనమ్మ. కడారి కొమరయ్య. కడారి బీరయ్య. కడారి రవి. గడ్డం మల్లయ్య. మాటూరి జయపాల్. అర్థం సంపత్. తంగేళ్లపల్లి కిరణ్. కడారి మహేష్. ఉడతల రవి. బొజ్జ రవి. పంగ స్వామి. గడ్డం ఐలయ్య. తదితరు రైతులు అక్కడ గండిపడిన ప్రాంతాన్ని ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేయడం జరిగింది వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.




## సెయింట్ ఆంథోనీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ధర్మసాగర్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ మోడల్స్ మరియు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజారపు ప్రభుదేవ, డైరెక్టర్ అనూష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను తిలకించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రభుదేవ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. చంద్రశేఖర వేంకట రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను ధృవీకరించిన రోజు జాతీయ సైన్స్ డేగా నిర్వహిస్తున్నామని చెప్పారు. విజ్ఞానశాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన చైర్మన్ రాజారపు ప్రభుదేవ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయులు దేవకి, రవళి, కవిత, సుమ, శ్రీలత, సుమలత, శ్రీకాంత్, హాజీరబీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ వీరులకు ఘన నివాళులు

**ధర్మసాగర్ మార్చి 1 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ ( ఎం ఎస్ పి ) జిల్లా అధికారి ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో మాదిగ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లోడీ సొసైటీ కోఆర్డినేటర్ పుట్ట సుధాకర్, మాచర్ల బాబు మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, చిలుక రాజు మాదిగ, కొట్టె శివ మాదిగ, గంగారపు రాజేందర్ మాదిగ, పుట్ట ప్రణయ మాదిగ, బొక్క రమేష్ మాదిగ, ఎండీ కాజా మియా, బొడ్డు రాజు, బొడ్డు బన్నీ, పొలుమారి అఖిల్ మాదిగ, ఎలా కృష్ణ, మేకల బన్నీ మాదిగ, కొట్టె సిరిల్ తామాస్ మాదిగ, చిలుక అ ఖిల్ మాదిగతదితరులు పాల్గొని అమరవీరులకు జోహార్లు అర్పించారు.




# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

**అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాలు**

**ఖిలా వరంగల్ చమన్ లో దిష్టిబొమ్మ దగ్ధం**



వరంగల్ సిటి మార్చి1 ప్రభాతవార్త

ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను నిరసిస్తూ ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో ఆ దేశాధినేతల దిష్టిబొమ్మను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికార ప్రతినిధి గంగుల దయాకర్, బండి కోటేశ్వరరావు లు హాజరై మాట్లాడారు. గతంలో ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలు ఇరాన్ పై దాడి చేశాయని మళ్లీ తిరిగి గత రెండు రోజులుగా ఆ దేశంపై వైమానిక దాడులు చేస్తున్నాయని, ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలు విరుద్ధమని అన్నారు. ఒక దేశ అంతర్గత విషయాలలో జోక్యం చేసుకునే అధికారం మరొక దేశానికి ఉండదని ఏ సమస్య అయినా ఉద్భవిస్తే ఆ దేశ ప్రజలే పోరాడి పరిష్కరించుకోవాలి, కాని అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ధిక్కరించి అమెరికా సామ్రాజ్యవాద దేశం జినోసైడ్ ఇజ్రాయిల్ హంతక ప్రభుత్వాలు కలిసి ఇరాన్ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అన్యాయుధాలు తయారు చేసుకుంటున్నదని ప్రపంచ మానవాళికి ముప్పని ఈ దాడులకు పాల్పడుతున్నాయి. చాలా ఏళ్ల క్రితమే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అన్యాయిదాలను కలిగి ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. సామ్రాజ్యవాద దేశాలకు తలోగ్గని దేశాలపై అసంబద్ధ ఆరోపణలు చేసి ఆ దేశాలను కూల్చివేయడం హత్యాకాండ కొనసాగించడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో చమురు నిల్వల పై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ దాడులను చేస్తున్నది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం నిన్న వెనిజులా నేడు ఇరాన్ రేపు మరొక దేశంపై దాడి చేసే దురాక్రమణ విధానాలు అనుసరిస్తు ఆదేశాల సార్వభౌమాధికారాన్ని హరిస్తున్నది. ఈ దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజలకు మద్దతు తెలపాలని ప్రజలు ప్రజాసామికవాదులను వారు కోరారు. ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

**కొమ్మల జాతరపై డీసీపీ అంకిత్ కుమార్ సమీక్ష సమావేశం**

గీసుగొండ, 01 మార్చి ప్రభాతవార్త.

గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో జరుగనున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పికెటింగ్, బందోబస్తు విధుల్లో అదనపు పోలీసు బలగాలను నియమించి నిరంతర గస్తీ నిర్వహించాలని తెలిపారు. జాతర నిర్వాహక కమిటీ, రెవెన్యూ, విద్యుత్, ఆర్ !! బీ, పంచాయతీ రాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని డీసీపీ స్పష్టం చేశారు. అదేవిధంగా కొమ్మాల జాతర కోసం ప్రభ బండ్ల నిర్వాహకులకు పోలీసులు జారీ చేసిన సూచనలు. 1. ప్రభ బండ్ల వారికి కేటాయించిన స్థలంలో తయారు చేసుకోవాలి. 2. ప్రభ బండికి బండికి మధ్య దూరం కనీసం 100 మీటర్ల ఉండేలాగా చూసుకోవాలి. 3. ప్రభ బండ్ల పై రాజకీయ పార్టీ జెండాలు ఉపయోగించరాదు. 4. ఏ వ్యక్తి లేదా ఇతరులను కించపరిచే లేదా రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు, నినాదాలు, హావభావాలు ప్రదర్శించరాదు. 4. ప్రభ బండ్లకు డీజే బిగించడం పూర్తిగా నిషేధం. ఎవరైనా కావాలనుకుంటే పరిమితులకు మించకుండా సౌండ్ సిస్టం పెట్టుకొనవలసి ఉంటుంది. 5. ప్రభ బండ్లు అధిక ఎత్తు ఉంటే ఎటువంటి ప్రమాదాలు లేదా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదే. 6. ప్రభ బండ్ల మార్గంలో ఎలక్ట్రికల్ వైర్లు ఉండవచ్చు అటువంటి వాటి వల్ల ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి. 7. ప్రభ బండ్లకు జనరేటర్ లేదా కరెంటు వాడినట్లయితే సరైన భద్రతా చర్యలు తీసుకోవాలి. ప్రభ బండ్ల తయారీ సమయంలో, వాటిని అర్హత కలిగిన వారితో తనిఖీ చేయించుకొని సరిగా ఉండేలా చూసుకోవాలి. 8. ప్రభ బండ్లు మార్గంలో, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు. అంబులెన్స్ లు , ఇతర అత్యవసర వాహనాలకు తప్పనిసరిగా దారి ఇవ్వాలి. 9. ఏవైనా అనివార్య కారణాల వల్ల ప్రభ బండ్లకు అనుకోకుండా అంతరాయం కలిగితే, ప్రత్యామ్నాయ ప్రణాళికను ఏర్పాటు తీసుకోవాలి. 10. ప్రభ బండ్ల ప్రారంభం నుండి అవి పూర్తయి నిష్క్రమించే వరకు, నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలి. 11. ప్రభ బండ్ల శ్రేణిలో పాల్గొనే వ్యక్తులు మద్యం సేవించకుండా ఉండే విధంగా చూసుకుంటూ ఎటువంటి అలజడులు, అల్లర్లు జరగకుండా ఇతరుల భద్రతకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా చూసుకోవాలి. 12. ప్రారంభం నుండి చివరి వరకు ప్రభ బండ్ల ర్యాలీని దిదిగిజు , పోలీస్ వీడియో, కెమెరా పర్యవేక్షణ ఉంటుంది అంతేకాక ఈ కార్యక్రమం స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ నిఘా ఉంటుందని గమనించగలరు. 13. ప్రభ బండ్ల వద్ద లేదా ఇతర వ్యక్తుల వద్ద ఎటువంటి మారణాయుధాలు లేదా పేలుడు పదార్థాలను కలిగి ఉండరాదు. 14. ప్రభ బండ్లు ఒకరి వెనుక ఒకరు మాత్రమే వెళ్ళవలసి ఉంటుంది అలా కాదని ముందు వ్యక్తిని క్రాస్ చేసి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయకూడదు. 15. ప్రభ బండ్ల నిర్వాహకులు ప్రభ బండ్లు ఊరేగింపును విజయవంతంగా నిర్వహించడానికి పూర్తి చేయడానికి పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎండోమెంట్స్ విభాగం, విద్యుత్ శాఖ ఇతర సంబంధిత విభాగాలతో పూర్తిగా సహకరించాలి. 16. పైన తెలిపినవ నియమ నిబంధనలే కాకుండా జాతర ప్రభ బండ్ల ఊరేగింపులో పాల్గొనే వారందరూ చట్టాన్ని ఉల్లంఘించ కుండా శాంతియుతంగా ఇతరులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా అధికారుల ఉత్తర్వులు పాటించి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏసీపీ వెంకటేష్, గీసుగొండ సీఐ డీ. విశ్వేశ్వర్, ఎస్సై కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి, వీరగోని రాజకుమార్, చాడ కొమరారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డిజిపి

వరంగల్ క్రైం మార్చి 1 ప్రభాతవార్త



వరంగల్ పోలీస్ కమిషనరేట్ మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారిక వాహనాల ఇంధన అవసరాలను ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా సకాలంలో, నాణ్యమైన సేవలతో తీర్చనున్నట్లు వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయపాలన నవమ్ర వంతవైన నిర్వహణకు ప్రాధాన్య ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ ఆయిల్ తేరితోరియల్ ఇంచార్జ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ మండల్ వికాస్ అభియాన్ ముగింపు వేడుకలు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 01



కేంద్ర ప్రభుత్వం 'మేరా యువ భారత్' వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువ మండల్ వికాస్ అభియాన్' కార్యక్రమం ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువ మండల్ వికాస్ అభియాన్ ద్వారా యువత మరియు యువజన సంఘాల అభివృద్ధికి గొప్ప అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లోని యువత సంఘాలుగా ఏర్పడి, స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ తమ గ్రామాలను తామే అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా యువత ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలను, రాయితీలను యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

**త్వరలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం**

క్రీడల పట్ల యువత ఆసక్తిని గమనించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ మండల పరిధిలో క్రీడాకారుల సౌకర్యార్థం త్వరలోనే అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ యువజన సంఘాలకు ప్రభుత్వం కేటాయించిన మై భారత్ స్పోర్ట్స్ కిట్స్ ను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. యువకార్యక్రమ కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ ముగింపు వేడుకల్లో వర్ధన్నపేట, రాయపర్తి మండలాల నుండి యువతీ యువకులు, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల దినోత్సవం వర్ధిల్లాలి

**ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న.**

గీసుగొండ ప్రభాతవార్త



మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కాశిబుగ్గ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమర వీరులకు జోహార్లు, నివాళులు అర్పించారు. పూలమాలల వేశారు. ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాషి మోహన్ పాల్గొని గత 32 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ సాధనకై పోరాడిన వారి ఆత్మబలిదానాల త్యాగాలమే ఈ వర్గీకరణ అని ఈ వర్గీకరణను మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నాము. ఈ వర్గీకరణ ఫలితాలను మాదిగలు ఉపయోగించుకో వాలని కేదాసి మోహన్ అన్నారు అదే కాకుండా రాష్ట్రంలో మాదిగల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్ముల బిక్షపతి ,ప్రధాన కార్య దర్శి ఇల్లందుల సురేష్, జిల్లా యువసేన అధ్యక్షులు సాగర్ ,దుగ్గొండి అధికార ప్రతినిధి నల్ల బాబురావు, నర్సంపేట ఇన్చార్జి ఆకులపల్లి ఉప్పలయ్య, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగెల యాకుబ్ ,సంగెం మండల అధ్యక్షులు జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో డీజీపీ పర్యటన..

### - జిల్లాకేంద్రంలో భరోసా సెంటర్ షీ టీమ్ కార్యాలయం ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలో డీజీపీ శివధర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్



డీజీపీ శివధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. అనంతరంతెలంగాణ రాష్ట్ర



మహిళా రక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ తోపాటు షీ టీమ్ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్‌రెడ్డి మాట్లాడుతూ బాధితులకు భరోసా, లైంగిక వేధింపులు, గృహ హింస, పోక్సో కేసుల బాధితులకు ఒకేచోట వైద్యం, న్యాయం, మానసిక సహాయం అందించడమే ఈసెంటర్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మహిళలరక్షణ కోసం నిరంతరం పనిచేసే షీ టీమ్స్ కోసం అత్యాధునిక వసతులతో కూడిన ప్రత్యేక కార్యాలయాన్ని ఇక్కడ అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్




జోన్ జనగామ డిసిపి బి.రాజమహేంద్ర నాయక్, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జనగామ రూరల్, మార్చి1 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే ప్రోగ్రాం, అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ విజేతలకు పతక ప్రదాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా డీసీపీ బి. రాజమహేంద్రనాయక్, జనగామ జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంలో విద్యార్థులు వివిధ విభాగాల నుండి తయారు చేసిన ప్రయోగాలను వారు పరిశీలించారు. కెమికల్ రియాక్షన్స్, బ్లడ్ క్లాటింగ్, డిఎన్ఏ వంటి ప్రయోగాలు, పీపీటీ ప్రెసెంటేషన్స్ పోస్టర్ ప్రెసెంటేషన్స్ విద్యార్థులు నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో సరూర్‌నగర్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 8న జరిగిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో బంగారు పతకాలు, కాంస్య పతకాలు సాధించిన వారికి ప్రయోగాలు చేసిన వారికి డీసీపీ రాజమహేంద్రనాయక్ బహుమతులు ప్రధానం చేసిన అనంతరం మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, పరీక్షలంటే



భయపడకూడదని, తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ విధేయులుగా ఉండాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి, ములుగు మహబూబాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. వి. ఎన్ చారి, కరాటే మాస్టర్ సురేందర్, మేజిషియన్ ఆనంద్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాట్లుకోల్పోతున్న బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### - జిల్లా జేఏసీ కన్వీనర్ రాజు డిమాండ్

జనగామ టౌన్, మార్చి1 ప్రభాతవార్త :

జనగామ నుండి దుద్దెడ వరకు నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదారి 365బి జనగామ పట్టణంలో ప్లాట్లు కోల్పోతున్న ప్లాట్ యజమానులకు నష్టపరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టడం దారుణమని, వెంటనే నష్టపరిహారం చెల్లించి బాధిత యజమాను ఆదుకోవాలని లేకుంటే రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటామని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నిర్మాణంలో జనగామ పట్టణంలోని ఏకశిల గడ్డకు ప్లాట్లు కోల్పోతున్న ప్లాటు యజమానులు



చేపట్టిన రిలేదీక్షలు ఆదివారం నాటికీ అరవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను జనగామ జిల్లా జేఏసీ చైర్మన్ మంగళంపల్లి రాజు ప్రారంభించి మాట్లాడుతు జనగామ ప్రజల సమస్యలకోసం ఎంపీ వెంటనే స్పందించాలని, రోడ్డు వేయడం అభివృద్ధి అయినప్పటికీని రోడ్డు నిర్మాణంలో జాగా కోల్పోతున్న వారికి అన్యాయం జరిగితే ఇదేమి అభివృద్ధిఅని ప్రశ్నించారు. నష్టపరిహారం అందించే దాంట్లో అధికారులు అలసత్వం వహించడం సరైనపద్ధతి కాదని చిన్న చిన్న కారణాలతో ప్లాట్ కోల్పోతున్న యజమానులను ఇబ్బంది పెట్టకుండా తక్షణం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్, శ్యాంసుందర్, వెంగిని, ఏనుగుల సునీత, తీగుళ్ల అంజాలు, రవీందర్‌రెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలోనే పాలుకొనుగోలు చేయాలని పాడిరైతుల ధర్నా

బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని విజయ పాల ఉత్పత్తిదారుల కేంద్రంలోనే తమ పాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని కొన్నె గ్రామ పాడి రైతులు పాలక్యాన్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి 30కిలోమీటర్ల దూరంలో ఉన్న జనగామకు పాలు తరలించడంవల్ల తమకు అన్ని రకాల ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తెల్లవారుజామున నాలుగు



గంటలకే గ్రామం నుంచి జనగామ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు కూడా రావడంలేదని మొరపెట్టుకున్నారు. ఈ విషయమై మేనేజర్ డిడి, సూపర్‌వైజర్, బీఎంసీ చైర్మన్‌లకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తమ సమస్య పరిష్కరిస్తామని చెప్పి జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. తమ గ్రామానికి కేవలం పదికిలోమీటర్ల దూరంలో ఉన్న మండలకేంద్రమైన బచ్చన్నపేటకి తమ పాలు తీసుకునేలా అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. ఈ మేరకు సంబంధిత బాధ్యులు వచ్చి ఇకనుంచి పాలు బచ్చన్నపేటలోనే తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పాడిరైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనగామ వార్త



## డీజీపీ, సీపీలకు పుష్పగుచ్ఛం అందించిన కలెక్టర్



జనగామ టౌన్, మార్చి1 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రాన్ని ఆదివారం డీజీపీ శివధర్‌రెడ్డి, సీపీ సన్‌ప్రీత్‌సింగ్ సందర్శించి జనగామ ఏసీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రంతోపాటు షీ టీమ్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝ డీజీపీ శివధర్‌రెడ్డి, వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్‌లకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## ఈనెల 3న శ్రీసోమేశ్వర ఆలయం మూసివేత



పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 3న ఉదయం 8 గంట లకు ఆలయం మూసివే యనున్నట్లు (ద్వారబంధనం) ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ, ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి 4వ తేదీ బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా భక్తులు సహకరించాలని వారు కోరారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు.. కన్నీటి నివాళులు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసరాజశేఖర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజుమాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు పాకాల కుమ్మర స్వామి మాదిగ, మండల సీనియర్ నాయకులు బొడ్డు నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అల్వాల విజయ్‌కుమార్ మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి, గంధ మల్ల నాగరాజు, కొల్లూరు సంపత్, చెల్లపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగ, కర్రె శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల మల్లేష్ మాదిగ, వీహెచ్‌పీఎస్ మండల నాయకులు ఆల్వాల స్వామి మాదిగ, బేడ బుడగ జంగాలహక్కుల సమితి మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అశువులు బాసిన మాదిగ అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిరు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొలకలూరి నిరంజన్ మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్ల రాజశేఖర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేకమైన ఉద్యమా పోరాటలు చేస్తున్న క్రమంలో 12 మంది మాదిగలు తమ ప్రాణాన్ని త్యాగం చేయడం జరిగిందన్నారు. మా ప్రాణం కన్నా మా జాతి అభివృద్ధి మాకు ముఖ్యమంటూ పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారన్నారు. వారి ప్రాణత్యాగమే ఈరోజు మాదిగ జాతి మొత్తం వర్గీకరణ ఫలాలు ఉద్యోగ ,విద్య సంక్షేమ రంగాలలో అందుకుంటున్నారన్నారు. వారిని ప్రతి సంవత్సరం మార్చి 1న త్యాగాలను స్మరించుకుంటూ రాబోయే తరాలకు మాదిగ మృతవీరుల ఆశలను స్మరించు కోవలసిన బాధ్యత మన జాతి యావత్తు మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల నాయకులు మునిగె యాకోబుమాదిగ, వేల్పుగొండ రాజుమాదిగ, మాదాసి బాబుమాదిగ, గుండేటి విరేష్ మాదిగ, అబ్బా దాసి మదార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాదాసి దిలీప్ మాదిగ, అబ్బదాసి వెంకన్న, కొంగర ప్రణయ్, దామెర ప్రభు కిరణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు



చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్యరెడ్డి మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, మండల నాయకుడు జున్నుతుల మహేందర్‌రెడ్డి, అడుప రమేష్, అశోక్, సాంబయ్యతో పాటు మరో యాభై మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కృష్ణచైతన్య రెడ్డి మాట్లాడుతూ తాము గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మాజీ అధ్యక్షుడు గోపాల్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, ఈర్యనాయక్, లక్ష్మణ్, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉపసర్పంచ్ బండి హరీష్, దొంతి శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బొంత శ్రీనివాస్, కుండె కుమారస్వామి, మెంతుల రమేష్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డిపై దాడి సరైంది కాదు



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

పట్టణంలోని సిద్దార్థ విద్యాసంస్థల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డిపై దాడి సరైంది కాదని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆదివారం అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుర్రం అజయ్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బీఆర్ఎస్వీ నర్సంపేట డివిజన్ ఇంచార్జి సదిరం వినయ్‌లు మాట్లాడుతూ గోగుల ప్రభాకర్ రెడ్డి ఇంటి వెనకాల మట్ట సింధూర రెడ్డి వారి కుటుంబం ఇంటి పర్మిషన్ అనుమతులు తీసుకొని ఆ ప్రాంతంలో హాస్పిటల్ నిర్మిస్తుంది. ఆ హాస్పిటల్ నిర్మించుకున్న పర్వాలేదు కానీ మా ఇంటికి ఇబ్బంది కలిగేలా మా ఇంట్లోకి ఏమి వాసన రాకుండా చూడండి అని అనేకమార్లు గోగుల ప్రభాకర్ రెడ్డి, మట్ట సింధూర రెడ్డితో పాటు వారి నాన్న మట్ట మధుసూదన్ రెడ్డికి మొదటి నుండి వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది. అయినప్పటికీ వారి వినిపించుకోకుండా గోగుల ప్రభాకర్ రెడ్డి ఇంటికి అనుకుని బాత్రూంలు నిర్మించారు, దీనివల్ల మా ఇంట్లోకి వాసన వస్తుందని చెప్పిన వినకపోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన లాభం లేకపోవడంతో హైకోర్టులో కేసు వేయడం జరిగిందని దీనిని జీర్ణించుకోలేని మట్ట మధుసూదన్ రెడ్డి, మట్ట సింధూర రెడ్డి మరి కొంతమంది దుండగులతో నిన్న రాత్రి ఇంటి మీదికి వెళ్లి అత్యంత దారుణమైనటువంటి పద్ధతుల్లో మహిళలను తాకరాని చోట తాకుతూ ఇష్టం వచ్చినట్లు దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులను సిసి కెమెరాలు పగలగొట్టి దాడి చేయడం జరిగిందన్నారు. ఇట్లాంటి దాడులను విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి దాడికి ఒడిగట్టినటువంటి వారిని పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాల్ సాగర్ ప్రమోద్ కిరణ్ రవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి వాడలు లేని నర్సంపేట మా లక్ష్యం



నర్సంపేట, మార్చి 1, ప్రభాతవార్త

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో మురికి వాడలు లేకుండా చేయడమే తమ పాలకవర్గం లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు పట్టణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన్న చైర్ పర్సన్ మాట్లాడుతూ గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 30 వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూడడానికి అన్ని వార్డులు పర్యటిస్తున్నట్లు తెలిపారు. గౌరవ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో త్రాగు నీటి సమస్య పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా పద్మశాలి బిడ్డగా పుట్టి నర్సంపేట చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, నర్సంపేట పద్మశాలి కుల బాంధవుల ఇంత పెద్ద ఎత్తున అభినందన సభ ఏర్పాటు చేసిన కుల బాంధవులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంగం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాశ్, గౌరవ అధ్యక్షులు బాల్నె సర్వేశం, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస రావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, స్థానిక కౌన్సిలర్ ములుకల వినోదసాంబయ్య, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు వెలుదండి స్వరూప, గోక రామస్వామి, కోదాలు వీరాస్వామి, గడ్డం రాజేందర్, పుట్టపాక రామస్వామి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గాజుల రాము, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కద్దూరి రాజమల్లమ్మ ఇటీవలే మృతిచెందింది. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె దశ దిన వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేశారు. అలాగే ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, దార రంజిత్, ఉపసర్పంచ్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, దయ్యాల రాజు, వెంకన్న, శంకర్, బాలరాజు, మల్లేషం, స్వామినాయక్, రాములునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 47 వసంతాల పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు దశాబ్దాల పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1978-79 సంవత్సరంలో 9వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం ఒకే వేదికపై కలుసుకున్నారు. నాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలాగే నాడు విద్య నేర్పిన గురువులు లేకపోవడంతో వారిని



స్మరించుకొని నివాళ్ళు అర్పించారు. అలాగే మరికొంత మంది పూర్వ ఉపాధ్యాయులను వేదికపై రప్పించుకొని వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా మండల కేంద్రంలో ఇలాంటి కలయిక జరగడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్ని దశాబ్దాలు గడిచినప్పటికి ఇలాంటి కలయిక ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సీనియర్ సిటిజన్ క్లబ్ మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, గోల్కొండ అరుణ, సుధారాణి, విజయ, కోడం అరుణ, చందుల దేవమ్మ, పత్తి పూలమ్మ, నల్ల విజయ, బందారి సత్యం, కంది కృష్ణారెడ్డి, పత్తి అనంతరెడ్డి, గట్ల కృష్ణయ్య, గందం బుచ్చిరాములు, ముత్యం సాంబయ్య, గాబ్రియేల్, పర్శ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

చెన్నారావుపేట, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు నేటి నుండి శిక్షణా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వెంకటసాయిశివానంద్ తెలిపారు. మొత్తం మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ అందిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి నిధులు, ఇతర కార్యక్రమాలపై సభ్యులకు శిక్షణ ఇస్తామన్నారు. ఇందుకు ఆయా గ్రామాల వారిగా వార్డు సభ్యులు సకాలంలో తరగతులకు హాజరుకావాలన్నారు.

## కండ్లను శుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, మార్చి 1, ప్రభాతవార్త

ప్రతి వ్యక్తి కండ్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఆప్టికల్స్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ శోభన్‌బాబు అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఆదివారం నర్సంపేట లక్ష్మీగణపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నితమైన నయనాలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కండ్లల్లో నలకలు పడకుండా, దుమ్ము పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోగుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎద్దు పద్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం రోజున ఆలయం మూసివేత

నల్లబెల్లి, మార్చి 1, ప్రభాతవార్త

నల్లబెల్లిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మార్చి 3వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయబడుతుందని ఆలయ అర్చకులు పెండోట మురళీమోహనవారి తెలిపారు. కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా మంగళవారం రోజు ఉదయం 6:30 గంటల లోపు పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవాలయం తలుపులు మూసి వేయబడును. మరుసటి రోజు బుధవారం ఉదయం 6 గంటలకు ఆలయం తలుపులు తెరవబడును. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం భక్తులక దర్శనానికి అనుమతించబడును. భక్తులు ఈ మార్పును గమనించాలని కోరారు.

# కోట గుళ్ళ లో పరకాల సివిల్ జడ్జి సాయి శరత్ దంపతుల పూజలు

**భూపాలపల్లి రూరల్ (గణపురం), మార్చి 01, ప్రభాతవార్త:**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో హనుమకొండ జిల్లా పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ గాండ్ల శాంభవి, సాయి శరత్ దంపతులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను జడ్జ్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి గోమాతలకు పండ్లను, దాన బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు..

## అటవీ గ్రామాలలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**భూపాలపల్లి ప్రభాతవార్త**




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూపాలపల్లి మండల సమితి ఆధ్వర్యంలో గొల్ల బుద్ధారం గ్రామంలో సిపిఐ పార్టీ ప్రచార కార్యక్రమం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ పార్టీ సభ్యులందరికీ సభ్యత్వ కార్డులు ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ కమిటీలు సంపూర్ణంగా వేసుకొని శాఖ కార్యదర్శిలను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా కోరారు .. గ్రామాలలో ఉండే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అంబాల సాంబయ్య, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## కనకయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన బుర్ర కనకయ్య మొదటి వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ లు హాజరై కనకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, జిల్లా మండల నాయకులు నేపాలి రాకేష్, మేడిపల్లి శ్రీనివాస్, చింతల తిరుపతి, మర్రి నరేష్, నగేష్, నేపాలి రాజేష్, తూముల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ దంపతుల పూజలు

**భూపాలపల్లి రూరల్ (గణపురం), మార్చి 01, ప్రభాతవార్త:**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో భూపాలపల్లి ఎస్ ఐ మచ్చ సాంబమూర్తి సుచరిత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు ఎస్ఐ దంపతులను కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మృతుడి ప్రధమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త ;**



మండల కేంద్రానికి చెందిన బుర్ర తిరుపతి తండ్రి కీర్తిశేషులు బుర్ర కనకయ్య ప్రధమ వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ హాజరై మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీ లు కటుకూరి పద్మా నరేందర్, గుర్రపు సునీత తిరుపతి, మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, నాయకులు అల్లంరాజు, బుర్ర కరుణాకర్, చిలుకల సదానందం, బండి రాజు, లవన్ బాబు, హోంగార్డు బుర్ర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాట అమరవీరులకు ఘన నివాళులు

**భూపాలపల్లి, మార్చి 01, ప్రభాతవార్త:**

రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిరక్ష్యంల్ల చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉండి నమ్మించి ఎస్సీలను మోసం చేసిన ప్రభుత్వాలపై మాదిగల ఆగ్రహానికి గురై మృతి చెందిన ఎస్సీ అమరవీరుల చిత్రపటాలకు భూపాలపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమోళి , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే ఎంతో మంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు ప్రస్తుతం కొనసాగిస్తున్న 15!! రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ ఉప కులాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు బిక్షపతి, రాజేందర్, సురేష్, చిరంజీవి, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు..



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

**సీఐ మల్లేష్.**

**చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త :**



శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు పనిచేయాలని సీఐ మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి పోలీస్ స్టేషన్ లో శాంతి భద్రతల పరిరక్షణపై సిబ్బందికి ఆదివారం దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మమేకంగా ఉండాలని సూచించారు. వారి సమస్యలను సానుభూతితో వ్యవహరించి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. నిందితుల పట్ల అత్యంత కీలకంగా వ్యవహరిస్తూ కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీసులంటే ప్రజల్లో, బాధితుల్లో నమ్మకం కలిగేలా వ్యవహరించాలని సూచించారు. సిబ్బంది తప్పనిసరిగా డ్యూటీకి వెళ్లే సమయంలో లాఠీలు తమ వెంట తీసుకువెళ్లాలని, ప్రజల దృష్టిలో ఇమేజ్ పెంచేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల అమర్యాదగా వ్యవహరించకుండా వారి సమస్యలను సానుభూతితో విని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని సాధ్యమైనంతవరకు నిషేధించాలని పేర్కొన్నారు. ప్రధానంగా సివిల్ వ్యవహారాల్లో తలదూర్చకుండా వ్యవహరించాలని హితువు పలికారు. ఫిర్యాదుదారులపై కఠినంగా వ్యవహరించకుండా, సానుభూతిని వ్యక్తం చేస్తూ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో సమీక్ష సమావేశాలు నిర్వహించి, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దిశ నిర్దేశం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో ఎస్సై 3 ఈశ్వరయ్య, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

**స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రజిత రెడ్డి**

**టేకుమట్ల మార్చి 02 ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్లో శ్రీ లక్ష్మీ మ్రి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రజిత రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిరక్ష్యంల్ల అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమే తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు, వృద్ధులకు పిల్లలకు, వైద్య, కంటి, రక్త పరీక్షలు, నిర్వహించి మందులను పంపిణీ చేశారు, అనంతరం ఆ గ్రామ సర్పంచ్ గునిగంటి రజనీ మహేందర్, ఉప సర్పంచ్ కౌడగాని నవీన్, శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్, ఆ వైద్య బృందానికి శాలువలతో ఘనంగా సన్మానించారు అనంతరం వైద్య బృందం శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవి ముక్కు గొంతు నిపుణులు వినిల్ రెడ్డి, లింగయ్య, ఎముకల శస్త్ర చికిత్స నిపుణులు రాజేష్ కూరపాటి, దంత వైద్య నిపుణులు మనోరంజన్ రెడ్డి సృజనా రెడ్డి, పిల్లల నిపుణులు మధుసూదన్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ కుమార్ నాయక్ లో శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదిక విద్యావ్యాపారాన్ని ప్రోత్సహించేలా ఉంది

మహబూబాబాద్ టౌన్, మార్చి1, ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యాకమిషన్ విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించేలా ఉందని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ విమర్శించారు. ఆదివారం స్థానిక కోర్టు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నివేదిక ప్రతులను చెత్తబుట్టలో వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ రిపోర్టు కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ఉందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 26వేల ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయడానికి సూచనలు చేయాల్సింది పోయి వాటి స్థానంలో 2వేల తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సిఫారసు చేయడం విడ్డూరంగా ఉందని, ఈ సిఫారసు అమలు చేస్తే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాస్, శ్రీశైలం, చీకటి ఉపేందర్, సాంబయ్య, ఉపేందర్, బిక్షపతి, రామలింగారెడ్డి, విజయ్‌కుమార్, బాబురావు, రమేష్, నర్సింహరాజు, బావ్‌సింగ్, రఘువేందర్, అంజయ్య, వెంకటేశ్వర్లు, నరేష్, శ్రీను, మనోహర్, రఫిక్, అరుణ, కిరణ్మయి, శ్రీనివాస్, కిస్టు, రంజిత్ కుమార్, రవి, రమేష్, రవీందర్, సుధాకర్, ఉస్మాన్, కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర్, ప్రతాప్, మణిశర్మ, వెంకటేశ్వర్లు, నాగరాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో మెడ్‌ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభం

బయ్యారం, మార్చి1, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ ప్రక్కన కొత్తగా మెడ్‌ప్లస్ మెడికల్ షాప్‌ను బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, జగ్గతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణతో కలిసి బయ్యారం ఎస్సై తిరుపతి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జగ్గతండ గ్రామ పంచాయతీలో నిహా కన్వెన్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, జగ్గతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు సావిత్రి, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వర రావు, సత్తిబాబు, నాగేంద్రచారి, సునిల్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు, మార్చి1, ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన గుండోజు రాము గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ రాము భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట దారాసింగ్, అయూబ్‌పాషా, చెన్నయ్య, అనిల్, మల్లయ్య, ఉపేంద్ర చారి, వీరాచారి, శ్రీను, నారాయణ, బ్రహ్మం తదితరులు ఉన్నారు.



# నిహ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సొసైటి మాజీ చైర్మన్

బయ్యారం, మార్చి1, ప్రభాతవార్త:



బయ్యారం మండలం జగ్గతండా పంచాయతీలో చల్లా లక్ష్మినారాయణ నూతనంగా నిర్మించిన నిహా ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నిహా ఏసీ ఫంక్షన్ హాల్ అందరికి అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, బోద రమేష్, తమ్మిశెట్టి వెంకటపతి, నాగేశ్వరరావు, చంటి, నాగరాజు, కొమర శ్రీను, గుట్టయ్య, ఉపేందర్, రవి, వెంకట్రావు, మహేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

## -పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మహబూబాబాద్/మరిపెడ, మార్చి1, ప్రభాతవార్త:



సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లాలోని మరిపెడ మండల ఎంపిడివో కార్యాలయంలో బోగ్‌బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి కురవి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా వేడుక వద్దకు చేరుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని, యువత చెడుమార్గాన్ని వదలాలని, భక్తిమార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. పాడిపంటలు బాగుండాలని బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సూచించారు. ఈ వేడుకలో డాక్టర్



నెహ్రూనాయక్, అంబటి వీరభద్రం, రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, డాక్టర్ కరుణాకర్, రాజ్‌కుమార్‌జాదవ్, రామునాయక్, శ్రీరామ్‌నాయక్, శరత్‌నాయక్, గోపానాయక్, విజయ్, లింగ్యనాయక్, జిల్లా, మండల అధికారులు, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏనుగల్ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పర్వతగిరి, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని ఏనుగల్ గ్రామంలో 2001- 02లో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు గెట్‌టుగేదర్ పార్టీ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారి యొక్క పూర్వజ్ఞాపకాలు అనుభవాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను వారి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పసునూరి ఎల్లయ్య, రామూర్తి, నరసింగం, అటెండర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# బయ్యా నవీన్ కు ఎమ్మెల్యే సన్మానం

బయ్యారం, ప్రభాతవార్త, మార్చి 1



బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ ఇండోనేషియా దేశం బాలిలో జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత దేశం తరపున పాల్గొని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ సాధించిన బంగారు పతకాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య నవీన్ మెడలో వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బయ్య నవీన్ సాదించిన విజయం దేశంలోనీ క్రీడాకారులకు, యువతకు ఆదర్శమని అన్నారు. కష్టపడి సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని నవీన్ నిరూపించారని ప్రశంసించారు. నియోజకవర్గంలో యువ క్రీడాకారులు బయ్య నవీన్ ను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓసిటి కోసం ప్రతిజ్ఞ

వరంగల్ సిటి మార్చి1 ప్రభాతవార్త



వరంగల్ ఓసిటి లో ప్లాస్టిక్ వ్యర్థాలకు వ్యతిరేకంగా స్వచ్ఛ ఓసిటి నిర్మాణం కోసం కాలనీ వాసులు ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ ఒక ఉద్యమంగా చేయాలన్నారు. కాలనీ లో ప్లాస్టిక్, చెత్త నిర్మూలన తో ఓ సిటీ కాలనీ వాసులు ఆరోగ్యం గా ఉంటారని ప్రెసిడెంట్ జోగు చంద్రశేఖర్ అన్నారు. అందులో భాగంగా ఆదివారం సిటి కాలనీ వాసులు ఉదయం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్, చెత్త సేకరణ పని లో నిమాగ్నమైయ్యారు. కాలనీ బాగు కోసం, స్వచ్ఛమైన వాతావరణం కోసం చిన్న పెద్ద, మహిళ తేడా లేకుండా ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్లాస్టిక్ నివారణ లో బొబ్బల శ్రీనివాసరెడ్డి సెక్రెటరీ, బజ్జూరు వేణుగోపాల్ ట్రెజరర్, సూరం శంకర్ రావు, దయ్యాల ప్రభాకర్, కందె రావు, సూరం నారాయణరావు, ఘటికే శ్రీనివాసరావు, క్లబ్ హౌస్ మేనేజర్ భుజంగరావు, గోపాల రమణి, జోగు ఛాయాదేవి, గియ్యి ప్రమీల క, ఓ సిటీ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలు పిల్లలు పాల్గొన్నారు.



# శోభాయమానంగా లక్ష్మి నరసింహుని కళ్యాణం

ఇనుగుర్తి, మార్చి 1, ప్రభాతవార్త:



శ్రీ లక్ష్మీ ్మ నారసింహ స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు. మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని చారిత్రక పురాతన మహిమాన్విత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో భక్తుల జయ జయ ద్వానాల మధ్య శనివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు తిరునహరి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి పరిణయం కన్నుల పండువలా జరిగింది. కళ్యాణ వార్షికోత్సవాలలో భాగంగా ముందుగా ఎదుర్కోల్లా ఉత్సవం ఇనుగుర్తి పుర వీధిలో భక్తుల కోలాహలం మధ్య అత్యంత శోభాయమానంగా జరిగింది. యజ్ఞకర్తలు బద్రీనాథ్, జయరాంలు విశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనం, కన్యాదానం, మహా సంకల్ప పూజలతో మాంగల్య ధారణ చేశారు. ఈ అపూర్వ సమయంలో భక్తులు జయ జయ ద్వానాలతో దేవాలయ ప్రాంగణం మొత్తం మార్మోగింది. అనంతరం అర్చకులు నరసింహ, నందులచే స్వామివారి అమ్మవారి ఎచ్చరిక ఆట భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఒద్దిరాజు సోదరులు సుభాష్, అనిల్ కళ్యాణ్, చందర్, వినయ్ బాబు, వెంకటేశ్వరరావు, గాయత్రి గ్రానైట్స్ అధినేతలు వద్దిరాజు కిషన్ సతీమణి శశిరేఖ, ఎంపీ రవిచంద్ర సతీమణి విజయ, వెంకటేశ్వర్లు దంపతులతో పాటు వార్డుసభ్యులు ఇస్తారి, గుండ్లపల్లి రమ, నాయకులు దీకొండ వెంకన్న, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, గండు నాగన్న, శ్రీధర్, రఘువీర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్ ఢీకొనే ప్రమాధాన్ని తగ్గిస్తుంది : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు, మార్చి 1, ప్రభాతవార్త

డ్రైవర్లు మోటారు వాహానాన్ని నడుపుతున్నప్పుడు ప్రతికూల పరిస్దితులు లేదా ఇతరులు డ్రైవింగ్‌లో తప్పులు చేసినప్పటికి, వాస్తవమైన రాబోవు ప్రమాధకరమైన పరిస్దితులను ముందుగానే ఊహించే అభ్యసనాన్ని డిఫెన్సివ్ డ్రైవింగ్‌గా తెలుపటం జరుగుతుందని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. ఆదివారం విలేకరులతో వాహాన డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.....డ్రైవర్లు రొడ్డు భద్రత నియమ నిబంధనలు ఎల్లప్పుడు పాటించాలని, నియంత్రిత పరిమిత వేగంతో మాత్రమే వాహానం నడుపాలని, డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహించకుండా అనుక్షణం ప్రతమత్తంగా ఉండాలని, రొడ్డు పరిస్దితులను అంచనా వేసుకుని డ్రైవింగ్ చేయాలని పలు సూచనలు సలహాలు అందచేశారు. పొన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, క్షణికావేశంనకులొనై డ్రైవింగ్‌తో ప్రమాధాలను తెచ్చుకోవద్దని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సురక్షితం ప్రయాణం చేయడం ముఖ్యమని డ్రైవర్లు తప్పక పాటించాలని సూచించారు.

## శుభాకార్యానికి హాజరైన బీ ఆర్ఎస్ నాయకులు మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ పోరిక గోవిందా నాయక్

మంగపేట మార్చి1, ప్రభాత వార్త



శుభాకార్యానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు హాజరై చిన్నారికీ ఆశీస్సులు అందజేసిన మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ పోరిక గోవిందా నాయక్. మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి ్మనారాయణ, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, పబ్బోజు సత్యనారాయణ చారి మనుమరాల్లువేడుకకు హాజరై పుట్టిన రోజు ఆశీస్సులు ఆదంజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుడుముల లక్ష్మి ్మ నారాయణ, పోరిక గోవిందా నాయక్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, భూక్యా జంపన్న, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఏటూరునాగారం పట్టణ అధ్యక్షులు, ఖాజాపాషా, గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, రావుల రమణ, పార్టీ నాయకులు, పప్పు వెంకట్ రెడ్డి, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్, చీకుర్తి సుధాకర్, సిద్ధంశెట్టి లక్ష ్మణ్ రావు, చల్లగురుగుల తిరుపతి, పగడాల వెంకట్ రెడ్డి, వాస్రం నాయక్, కర్రీ రవీందర్ , రఘు, అనిల్ రెడ్డి, సాంబయ్య, చందర్ రావు, పంజాల సత్యం, యాలవర్తి శ్రీనివాస్ నర్సయ్య, రవి, గంగుల శ్రీను, ఆకుల ప్రభాకర్, చంద్రబాబు, మండల రవీందర్, గోపాల్, శోభన్, గద్దల రఘు, మాజీ ఎంపీటీసీ చందులాల్, యూత్ నాయకులు, డీజే రాజేష్, నాగేందర్, కాళ్ళ రామకృష్ణ, ప్రసాద్, మూగల రమేష్, కుడుముల జయంత్ బాబు, ఏటూరునాగారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, మూగల రాము తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రులు

మంగపేట మార్చి1 ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ ్మనరసింహ స్వామి దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్, పినపాక, భద్రాచలం, శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావు లతో కలిసి దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క మీడియా తో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీ ్మనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక మంత్రి సీతక్క కోరిక మేరకు శ్రీ హేమాచల లక్ష్మీ ్మనరసింహ స్వామి దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని, వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ గారు, ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్ , మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి , ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మాదిగ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

ఇనుగుర్తి, మార్చి 1, ప్రభాతవార్త:




ఎస్సీ ఏ బీ సీ డీ వర్గ వర్గీకరణతో పాటు, పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమించిన అమరవీరుల త్యాగాలను విస్మరించమని, వారి ఆశయ సాధనకు నిరంతరం పాటు పడతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెడుపాక యాకన్న అన్నారు. మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యాకన్న ఆధ్వర్యంలో మాదిగ ఉద్యమ పోరాట యోధుల సంస్మరణ దినం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతి కోసం ప్రాణాలర్పించిన మహావీరులను కీర్తించి స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం అన్నారు. మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ద్వారా చేపట్టిన ఉద్యమ బాట మహోన్నతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్తూరి కృష్ణ, మూరగుండ్ల సుమన్, చెడుపాక కళ్యాణ్, చెడుపాక సాయికిరణ్, చెడుపాక అరుణ్, కమలహాసన్, కొమ్ము కార్తీక్, గడ్డం మహేష్, జల్లె అన్వేష్, కముటం కుమార్, గడ్డం శ్యామ్ పాల్, మట్టి సన్నీ, గద్దల వరుణ్ సందేశ్, తాళ్ల జంపన్న, బిట్టు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడిగా రాయిలి అంజయ్య ఎన్నిక

ఇనుగుర్తి, మార్చి 1, ప్రభాత వార్త:

ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడిగా రాయిలి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆది చందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు రాయిలి అంజయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, కుల బాంధవుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, ప్రధాన కార్యదర్శి కామినేని హరికృష్ణ, కోశాధికారి దాసరి ఉప్పలయ్య, మరో ఉపాధ్యక్షుడు పాశం యాకంభ్రం పాల్గొన్నారు. అలాగే గౌరవ సలహాదారులు కామినేని బాలరాజు, బొల్లం ఉప్పలయ్య, రాయిలి ఏకంబార్, గుండు వేణు, రాయిలి రంగయ్య, కామినేని వెంకటయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ సంస్థను జయప్రదం చేయండి

కొత్తగూడ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్ట్ పార్టీ మొదటి మహాసభకు నూరు వసంతాలు నిండిన సందర్భంగామార్చి 5 న ఖమ్మం పట్టణం లో జరిగే సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ జాతీయ సదస్సు ను జయ ప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, సిద్ధ బోయిన జీవన్ పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహూ పాధ్యాయులు లెనిన్, స్టాలిన్ ల నాయకత్వాన 1917 అక్టోబర్ 17 న జారిస్ట్ రష్యాలో సోషలిస్టు విప్లవం విజయ వంతమైందన్నారు.ఇది ప్రపంచ చరిత్రలో విజయ వంతమైన మొట్ట మొదటి కార్మిక విప్లవ మన్నారు.దీని ప్రభావం ప్రపంచ పూ మూలల్లో ఉన్న కార్మిక కర్షక, బడుగు జీవుల పై పడిందన్నారు. వివిధ దేశాల్లో ఉంటున్న బ్రిటీష్ వ్యతిరేక ప్రవాస భారతీయుల ను కదిలించింద న్నారు.విదేశాల్లో ఉన్న భారతీయుల కు1918 లో నే సోవియట్ దన్నారు.ఇలాంటి వాళ్ళు ఇండియాలో కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచిం చరన్నారు. తెలంగాణ, తే భా గా, కయ్యూరు, పెప్సు, బక్సర్, తదితర భూస్వామ్య వ్యతిరేక జరిగిన రైతాంగ పోరాటాల్లో వేలాది మంది వీరోచితంగా పోరాడి అమరుల య్యారన్నారు. వారు ఎర్రజెండా కు వన్నె తెచ్చిన వీరులు, వారందరికీ ఈ సందర్భంగా సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ మరో సారి విప్లవ జోహార్లు అర్పిస్తూ దన్నారు.194451 లో సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోర్నాట ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమం చరిత్రా పుటలలో ప్రముఖ స్థానం సంపాదించు కుందన్నారు. ఈ పోరాటాన్ని పార్టీ నాయత్వం విరమించడం ద్వారా తీవ్రమైన ద్రోహం చేసిందన్నారు. పార్టీ నాయత్వం ఆది నుండి వర్గ పోరాటం స్థానంలో వర్గ సామరస్య, మితవాద, అతి వాద పంథా లు అనుసరిస్తూ వచ్చిందన్నారు.100 సంవత్స రాల కమ్యూనిస్ట్ ఉద్యమం లో దొర్లిన తప్పిదాలు నుండి గుణపాఠాలు తీసుకుంటూ, సమీక్షి స్తూ పురోగామ్మి చు టకు కృషి చేయాలని పార్టీ కోరుతుదన్నారు. మోడీ ప్రభుత్వం అణిచి వే త లు, విప్లవోద్యమన్ని, ప్రజా పోరాటాలను నిరోధించ జలవన్నారు. ఎక్కడ అణిచి వేత ఉంటుందో అక్కడ ప్రతిఘటన అనివార్యంగా ఉంటుదన్నారు. ఇది చారిత్రక సత్యమన్నారు. ప్రజలు ప్రతిఘటన పోరాట మార్గంలో పురోగమించాలని మా పార్టీ కోరుతుందన్నారు.ఇందులో భాగంగానే 2026 మార్చి 5 న ఖమ్మం పట్టణం కా,, సిపి రెడ్డి హాల్ (జూబ్లీ క్లబ్) లో జరిగే వంద సంవత్స రాల కమ్యూనిస్ట్ ఉద్యమం సదస్సు ను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు జిట బోయిన రామ చంద్రు, జోగ రణదీర్, వల్లపూ సాంబ రాజు, కాసర్ల లక్ష్మ య్య, చల్లా మహేందర్ శ్రీను, ఫాసా, పసునూరి రాజ మల్లు, కొనాకటి కొమరయ్య, ఐ త శ్రీరాములు, ఆలుగోజు వెంకన్న, కట్ల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



ఆత్మకూర్, ప్రభాతవార్త మార్చి 1:

ఆత్మకూర్ మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అర్షం స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్షం స్వామి మాదిగ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్షం స్వామి మాదిగ, నద్దునూరి రఘు మాదిగ, వేల్పుల గణేష్ మాదిగ, అర్షం సుధాకర్, కోడేపాక రాజు మాదిగ, సిలువేరు ప్రవీణ్ మాదిగ, అర్షం అనిల్ మాదిగ, కొమ్ముల శరత్ మాదిగ, అర్షం రేవంత్, అర్షం బన్నీ మాదిగ,

## కల్వల మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం, మార్చి 01: ప్రభాతవార్త....

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామ మున్నూరుకాపు సంఘం







నూతన కమిటీ అధ్యక్షుడిగా కూన మల్లేశం ఎన్నికయ్యారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మున్నూరుకాపు సంఘం 35వ వార్షిక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కూన శ్రీను, కోశాధికారిగా గనే యాదగిరి, ఉపాధ్యక్షులుగా గొట్టం యాకాంతం, సహాయ కార్యదర్శిగా పిన్ని రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కొంతం శ్రీనివాస్, సింగంశెట్టి ఏకాంతం, పూజారి సూరయ్య, ఆకుల సుధాకర్, సుంకరి వెంకన్న, పాల శ్రీనివాస్, కూన భద్రాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కొత్తగూడ మార్చి 01 ప్రభాతవార్త :

మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన చిలుకమారి వెంకన్న అనారోగ్యం తో శనివారం మృతి చెందడంతో పార్థివ దేహానికి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకన్నకు ఇద్దరు కుమార్తెలు స్వాతి, శ్వేత (బబ్లులు) భార్య విజయ వున్నారు.కూతురు తల కొరివి పెట్టడంతో గ్రామ ప్రజలువెంకన్న చేసిన సేవలను గుర్తు చేసుకొని దూకించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో నారాయణగిరి ఉపాధ్యాయురాలి ప్రతిభా

ధర్మసాగర్, మార్చి 1 (ప్రభాతవార్త):



జాతీయ సైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 28న ఎంకరేజింగ్ క్యూరియాసిటీ అండ్ క్రిటికల్ థింకింగ్ అమోంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ త్రూ సైన్స్ టీచింగ్ అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్‌ను ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో జిజ్ఞాస, ప్రశ్నించే స్వభావం మరియు శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య వ్యాఖ్యలను ఖండిస్తున్నాము

.హసన్ పర్తి, మార్చి 01, ప్రభాతవార్త.

నాగర్ కర్నూల్ కొమ్మర గ్రామంలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకుడు చిట్యాల బిక్షపతి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన శంకరయ్య అణగారిన వర్గాల ప్రజల వైపు మాట్లాడకుండా బాధితులను కించపరుస్తూ వాక్యాలు చేయడం సరికాదని హెచ్చరించాడు. ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తూ సొంత జాతి బిడ్డలను హేళన చేయడం, సంఘటనను దారి మళ్లించడం హేమమైన చర్యగా పేర్కొన్నాడు. బాధితులకు అన్యాయం జరిగే విధంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరయ్య వైఖరిని మార్చుకోవాలని, లేనిపక్షంలో సొంత జాతి ప్రజల తీవ్ర ఆగ్రహానికి గురికావలసి ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నాడు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు అంకయ్య, మధు చందర్, శేఖర్, బిక్షపతి, కనుక స్వామి, యాదగిరి, సుధాకర్, నరసయ్య, సదానందం, రాజు, ఉదయ్ తదితరులు ఉన్నారు.




## ఐరన్ మాత్రలు మింగిన బాలిక

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త

తోటి విద్యార్థినితో గొడవ పడి క్షణికావేశంలో ఓ బాలిక ఎక్కువ మోతాదులో ఐరన్ మాత్రలు మింగి అస్వస్థతకు గురైన సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో ఆదివారం జరిగింది. అస్వస్థతకు గురైన బాలికను వెంటనే తొలుత గూడూరు సిహెచ్‌సికి తరలించి ఆ తర్వాత మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఈ బాలిక గురుకులంలో 8 వ తరగతి చదువుతున్నది. కాగా ఆదివారం అదే గురుకులానికి చెందిన 7వ తరగతి విద్యార్థినితో జరిగిన గొడవ నేపథ్యంలో 8వ తరగతి బాలిక క్షణికావేశంలో తన వద్ద ఉన్న ఐరన్ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. మిగతా విద్యార్థుల ద్వారా ఈ విశయం తెలుసుకున్న గురుకులం సిబ్బంది వెంటనే బాలికను గూడూరు సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. వైద్యుల సలహా మేరకు ఆ తర్వాత సదరు బాలికను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఐదు ఐరన్ మాత్రలు మింగినట్లు గుర్తించామని, బాలిక పేరెంట్స్ కూడా ఆసుపత్రికి వచ్చి ఆమె దగ్గర ఉన్నారని ఎస్ఓ సునిత తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వృద్ధుడు మృతి

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త



చేపల వేటకని వెళ్లిన ఓ వృద్ధుడు చేపల కోసం వేసిన వలకు చిక్కుకొని చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని రాములుతండా శివారు బానోతుతండాలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన బానోతు నర్సింహా (67) ఆదివారం మధ్యాహ్నం చేపల వేట కోసం తండా సమీపంలో ఉన్న కుంకరాయికుంట వద్దకు వెళ్లాడు. చేపలు పట్టేందుకు చెరువులో వల వేస్తున్న క్రమంలో వల నర్సింహా కాళ్లకు చిక్కుకొని చెరువులో పడి నీళ్లలో మునిగి మృతి చెందాడు. కాగా ఈ సంఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## ఆటో బోల్తాపడి ఒకరికి గాయాలు

గూడూరు, మార్చి 1, ప్రభాతవార్త



ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని అయోధ్యాపురం సమీపంలో ఆది వారం జరిగింది. గూడూరు-నెక్కొండ రహదారిపై అయో ధ్యాపురం సమీపంలో టేకులతండా వద్ద గూడూరు వైపు వస్తున్న ఆటో ఒకటి ప్రమాదవశాత్తు బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న నెక్కొండ మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన భూక్య వీరన్న అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కాగా వెంటనే అతనిని 108లో నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనలో వీరన్న కాలికి తీవ్ర గాయమైనట్లు 108 టెక్నిషన్ శ్రీనివాస్ తెలిపారు.

## భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తోట్ల.రాజు యాదవ్

కాజీపేట మార్చి01(ప్రభాత వార్త)

కాజీపేట మండల్ 47 డివిజన్ చెందిన కాంగ్రెస్ నాయకుడు సత్యవరం.మధుకర్ తండ్రి అయిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్,ఓబిసి ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కృష్ణ సంధ్యల విజయ్ పల్లపు స్వామి పెనుకుల వినయ్ జిట్ట చంటి బండి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మంత్రి సుడిగాలి పర్యటన

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు**

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**మంత్రి కొండా సురేఖ**

వరంగల్ సిటి మార్చి1 ప్రభాతవార్త

వరంగల్ నగరంలో దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సుడిగాలి పర్యటన చేశారు. నగర పరిధి లో పలు అభివృద్ధి






కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అదివారం మున్సిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయం తో మత్వాడ ఈద్గా పునరుద్ధరణ పనులు, స్టాంప్ డ్యూటీ నిధులు కోటి నలభై లక్షల రూపాయల వ్యయం తో సిసి రోడ్లు నిర్మాణం, ఉర్సు స్మశాన వాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ్ సంఘం, మైనార్టీ కమ్యూనిటీ హాలు పనులు. ఎంజిఎం జంక్షన్ వద్ద 35లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన శిశు సంరక్షణ ప్రతిమను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయ్ లతో కలసి మంత్రి కొండా సురేఖ శంకుస్థాపనలతో పాటు ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని జిడబ్ల్యుఎంసి పరిధిలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దేశాయిపేట్ తుమ్మలకుంట లబ్ధిదారులైన ఆడెపు కల్పన ప్రవీణ్ కుమార్, దంపతులకు, పెరకవాడలోని నరహరిశెట్టి రమాదేవి కుటుంబ సభ్యులకు మంత్రి నూతన వస్త్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కేయూలో భారత్‌యూత్ పార్లమెంట్ జిల్లాస్థాయి పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్‌హాలులో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి పోటీలను కేయూ ఇంజనీరింగ్ కాలేజీ అండ్ టెక్నాలజీ, మేరా యువ భారత్ కలిసి సోమవారం నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు ఎమర్జెన్సీకి 50సంవత్సరాలు భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు." అనే అంశంపై పోటీలు జరుగుతాయని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ తెలిపారు. విద్యార్థులు అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన విద్యార్థులు నమోదు చేసుకొని పాల్గొనవచ్చు అన్నారు. విద్యార్థులు తమ కళాశాలల నుండి జారీ చేసిన బోనాఫైడ్ సర్టిఫికేట్ సమర్పించి పేర్లు నమోదు చేసుకొని మార్చి 2న ఉదయం 9గంటలకు కామర్స్ సెమినార్ హాలులో పాల్గొనాలని హాజరు కావాలన్నారు. 400మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని 200మంది విద్యార్థులకు పోటీలలో పాల్గొనడానికి అవకాశం కల్పించామని అందులో నుండి ఐదుగురు విద్యార్థులను రాష్ట్రస్థాయిలో పాల్గొనడానికి ఎంపిక చేస్తామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తెలిపారు. ఈ భారత్ యూత్ పార్లమెంటుకు ముఖ్యఅతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం పాల్గొంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఇస్తారి, సిహెచ్ అన్వేష్, ఆచార్య సదానందం, డాక్టర్ శైలజ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ విజయ చందర్, శ్రీనివాస్, కుమార్, మాసియుద్దీన్, మధు, శ్రీజ పాల్గొంటారని తెలిపారు.




# చింతకానిలో వెలిసిన శ్రీమన్నారాయణుడు..!

**వాగు గర్భం నుంచి బయల్పడ్డ అరుదైన విగ్రహం..!**

**చింతకాని వాగులో ఆధ్యాత్మిక వింత..**

**పురాతన విగ్రహం లభ్యం..!**

కాటారం/మహాముత్తారం మార్చి 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని వాగు పరిధిలో ఆదివారం ఒక అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. స్థానిక వాగు సమీపంలో పూడిక తీత పనులు లేదా ఇతర తవ్వకాల్లో భాగంగా అత్యంత పురాతనమైన విష్ణుమూర్తి విగ్రహం బయటపడింది. దాదాపు చెన్నకేశవ స్వామి రూపాన్ని పోలి ఉన్న ఈ విగ్రహాన్ని చూసి స్థానికులు భక్తిపరవశంతో మునిగిపోయారు. వాగు గర్భంలో శతాబ్దాలుగా





నిగూఢంగా ఉన్న ఈ విగ్రహం, వెలుగులోకి రావడంతో ఆ ప్రాంతమంతా ఖిగోవిందా.. గోవిందాఖి అనే నామస్మరణతో మారుమోగింది. ఈ విగ్రహం యొక్క శిల్పకళా రీతిని బట్టి ఇది అత్యంత ప్రాచీనమైనదిగా భావిస్తున్నారు. చుట్టుపక్కల చింతకాని, మాదారం, కొర్లకుంట గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహిస్తున్నారు. పురావస్తు శాఖ అధికారులు ఈ విగ్రహం ఏ కాలానికి చెందినదో పరిశీలించాల్సి ఉంది.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 1 ప్రభాతవార్త :

ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ అందించేందుకు ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్ష కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగింది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఆర్ఆర్‌బి, బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు శిక్షణ కోసం ఈ పరీక్ష నిర్వహించగా, మెరిట్ ఆధారంగా వందమందిని ఎంపిక చేయనున్నారు. పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి బాధ్యతలు నిర్వర్తించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ బి.నిర్మల పర్యవేక్షణలో పరీక్ష సజావుగా జరిగిందన్నారు.



# అరవై ఫీట్ల రోడ్డు పనులు ప్రారంభించాలి

**పొలం కోల్పోతున్న రైతులకు**

**నష్టపరిహారం చెల్లిస్తాం**

**రోడ్డు నిర్మాణానికి పార్టీలకు**

**అతీతంగా సహకరించాలి**

**రాష్ట్ర మంత్రి శ్రీమతి**

**కొండ సురేఖ మురలీధర్ రావు**

వరంగల్ సిటీ మార్చి 1 ప్రభాతవార్త





అండర్ రైల్వేగేట్ 32, 33వ డివిజన్ ప్రాంతానికి తలమనికమైన అరవై ఫీట్ల రోడ్డు పనులు నిర్మానానికి పార్టీలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ మురలీధర్ రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక కార్పొరేటర్ ముష్కమళ్ళ అరుణ సుధాకర్ ఆధ్వర్యంలో శివనాగేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాలినే అనిల్, గౌరవ అధ్యక్షులు ఆకుతోట రమేష్ సభ్యులతో కలిసి మంత్రితో పర్యటించారు. ప్రధాన నాళా, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి ఇతర కాలనీ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, వెంటనే మంత్రి తన మొబైల్ లో రోడ్డుకు సంబంధించిన వీడియో తీసి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు స్వయంగా పంపారు. తక్షణమే రోడ్డుకింద ఎంత పొలం పోతుందో ఎంతమంది రైతులు ఉన్నారో విచారణ జరిపి భాధిత రైతులకు టిడిఆర్ చెలించే విదంగా ప్రణాళికలు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మానానికి ఎస్టిమేషన్ వేయించి పనులను ప్రారంభించే విధంగా ప్రణాళిక చేయాలని కార్పొరేటర్ కు సూచించారు. స్థానిక ప్రజల కోరిక మేరకు తక్షణమే స్పందించి రోడ్డు పనులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి సురేఖకు శివనాగేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవీందర్, 38వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన దామోదర్ యాదవ్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోషాలు పద్మ, 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, స్థానిక నాయకులు కోడం శివకృష్ణ, దోరం ఆనంద్, కత్తెరశాల శ్రీధర్, బత్తిని గోపి గౌడ్, అడ్డకట్ల ఓంకార్, పర్వత మల్లేశం, రాముల భిక్షపతి, వనం శ్యామ్, తింగిల్కర్ శ్రీనివాస్, పిట్ట మహేష్, మహిళా నాయకురాళ్లు ఎదునూరి దేవేంద్ర, ఎగ్గెని రవళి, సునీత డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసిన,జంగా.రాఘవరెడ్డి



కాజిపేట్ మార్చి01(ప్రభాత వార్త)

కాజీపేట నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సత్యవరం.మధుకర్ 47వ డివిజన్ తండ్రి, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి వెంకటేశ్వర్లు మరణించారు.ఆ ప్రాంతంలో విషాదకరమైన వాతావరణం నెలకొంది.ఆయన మరణ వార్త విన్న తర్వాత,జంగా.రాఘవరెడ్డి ఈ కుటుంబంతో చాలా కాలంగా సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నందున, ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఆయన అకస్మాత్తుగా వచ్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు గారి పాడేను మోసుకెళ్లే అంతిమ యాత్రలో పాల్గొన్నారు.వెంకటేశ్వరులు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. రైల్వే శాఖలో నిజాయితీగా సేవలందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి కలగాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

కాజిపేట్ మార్చి01(ప్రభాత వార్త)



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటకు చెందిన పోతరబోయిన శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు.ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటన కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే వారివెంట మాజీ కార్పొరేటర్ అబూబకర్,సీనియర్ నాయకులు,అమర్,మట్టెడ కుమార్,లెంకలపల్లి శ్రీనివాస్,పంజాల జ్ఞానేశ్వర్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎన్నో పోరాటాలు మాదిగ అమరులకు నివాళులు

దామెర మండలం మార్చి1 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు,త్యాగాల ఫలితంగా వర్గీకరణ సాధించిన విషయాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళి అన్నారు.అదివారం మాదిగ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ దామెర మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి,జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు తెలుపుతూ నివాళులర్పించారు.త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని చేరలేదని,దండోరా తో అగ్గి పుట్టించి జాతికి వెలుగులు తీసుకొచ్చిందని అన్నారు.

## మేధా హై స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు

కాజిపేట్ మార్చి01(ప్రభాత వార్త)



మేధా,ఉన్నత,పాఠశాల,కాజీపేట్,రహమత్ నగర్,లో పాఠశాల వార్షిక దినోత్సవ 3వ మహోత్సవ కార్యక్రమం మేధా హైస్కూల్ చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి, దివ్య శృతి రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మేధా హైస్కూల్ చైర్మన్,డా.వి.మధుకర్ రెడ్డి, మాట్లాడుతూ విద్య అనేది పేదరికపు చక్రాన్ని విచ్ఛిన్నం చేయగల శక్తివంతమైన సాధనం. ఇది మెరుగైన ఉద్యోగాలు, మెరుగైన ఆరోగ్యం,ప్రకాశవంతమైన భవిష్యత్తుకు ద్వారాలను తెరుస్తుంది. కానీ విద్యకు అడ్డంకులను ఎదుర్కొంటున్న పిల్లలకు, నాణ్యమైన అభ్యాసం అందుబాటులో మేధా ఉన్నత పాఠశాల ఉంటుంది

## శస్త్ర చికిత్స లేకుండానే ఊపిరితిత్తుల మార్పిడి

మార్చి 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:వైద్యరంగంలో యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. తాజాగా యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎక్మో మరియు ఊపిరితిత్తుల మార్పిడి సేవలతో ఊపిరితిత్తుల సంరక్షణ మరింత బలోపేతం అయింది. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్, క్లిష్టమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు సరికొత్త ఆశలు కల్పిస్తూ.. అత్యాదునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ ఎక్మో (ఈ సి ఎం ఓ) మరియు లంగ్ ట్రాన్స్ ప్లాంట్ ఊపరితిత్తుల మార్పిడి) సేవలను విస్తృతం చేస్తోంది. ప్రధాన శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ మరియు లింఫ్ నోడ్ ఇన్ఫెక్షన్లను ముందుగానే గుర్తించేందుకు సహాయపడే ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ వంటి అదువాతన విదానాలను నిర్వహిస్తున్నారు. వీటితో పాటు క్రియోలాంగ్ బయాప్సీ, ట్యూమర్ డిటర్కింగ్ మరియు క్లిష్టమైన దొరాసిక్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉన్నాయి. వెంటిలేటర్లపై ఉన్నప్పటికీ శరీరానికి

## పెద్దకోడపాకలో కురుమ కుల పెద్దమనిషి, ఆలయ కమిటీ ఎన్నిక

శాయంపేట,మార్చి 1,(ప్రభాతవార్త)



:శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని బీరన్న గుడి ప్రాంగణంలో నిర్వహించిన కురుమ కుల సమావేశంలో కుల పెద్దమనిషిగా అమ్మరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే బీరన్న గుడి ఆలయ కమిటీ అధ్యక్షులుగా ముజిగిరి వేణును ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంద దీన ప్రభాకర్, ఉపసర్పంచ్ ఫైండ్ల సునిత చంద్రమోళి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. కుల ఐక్యతను కాపాడుతూ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.కురుమ కుల కమిటీ సభ్యులుగా అమ్మ అశోక్, అన్న మహేందర్, బుట్టి రవిందర్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము సారంగపాణి, చిట్టి రమేష్, అమ్మ రంజిత్, నంద రాజ్‌కుమార్, బుట్టి సురేష్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీలు రెండేళ్లపాటు తమ బాధ్యతలు నిర్వహించనున్నట్లు సమావేశంలో తెలిపారు.



అన్నారు. ప్రతి సంవత్సరం లక్కీ డ్రాలో వచ్చిన ఒక విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం ఉచిత విద్య అందించబడుతుంది. తల్లిదండ్రులలో ఒకరిని కోల్పోయిన పిల్లలకి ఫీజులో మినహాయింపు, పూర్తిగా తల్లిదండ్రులు లేని పిల్లలకి ఉచిత విద్య అందించబడుతుంది. అతి తక్కువ ఫీజులతోనడపబడుతున్న ఏకైక విద్యాసంస్థ మేధా ఉన్నత పాఠశాల అన్నారు.పాఠశాల వార్షిక నివేదికను సంవత్సర విజయాలను, ప్రగతిని వివరించారు.మేధా ఉన్నత పాఠశాల 3వ వార్షిక దినోత్సవ వేడుకలలో తల్లిదండ్రులు మొబైల్స్ నిశ్శబ్దంగా ఉంచి వేదిక వద్దకు రాకుండా ఆసక్తిగాచూస్తూ,నిమగ్నమయ్యారు,ఈ వేడు కలు,విద్యార్థు లలో,ఆత్మవిశ్వాసాన్ని,సృజనాత్మకతను,పెంపొందించడానికి,సహాయపడతాయి.మేధా హైస్కూల్ చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి అన్నారు.ఈ వార్షికోత్సవ వేడుకలలో స్కూల్ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవసరమైన ఆక్సిజన్ స్థాయిలను అందుకోలేని తీవ్రమైన శ్వాసకో!! వైఫల్యం ఉన్న రోగుల కోసం ఆసుపత్రిలోని ఎక్మో (ఈ సి యం ఓ) ప్రోగ్రామ్ ప్రాణవాయువులా పనిచేస్తోంది. పిపెంట్ ఉన్న చోటికి వెళ్లి ఎక్మోమ్ ప్రారంభించే ఖిఆన్‌సైట్ ఎక్మో ఇనిపియేషన్ఖి మరియు రోడ్డు రవాణా సేవలను కూడా వైద్య బృందం అందిస్తోంది. ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులలో విషమ స్థితిలో ఉన్న రోగులను సురక్షి తంగా సోమాజిగూడకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. కరీంనగర్, నాందేడ్ మరియు లాతూర్ వంటి నగరాల నుండి వచ్చిన పలువురు పేషెంట్లు సకాలంలో అందిన ఎక్మో సాయంతో కోలుకున్నారు..అదునాతన ఉపిరితిత్తుల చికిత్సలో తన అగ్రస్థానాన్ని చాటుకుంటూ, యశోద హాస్పిటల్స్ ఇటీవల 12 ఏళ్ల బాలుడికి ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన ఖిపారాక్వాట్ఖి సంబంధిత ఊపిరితిత్తుల మార్పిడిని విజయవంతంగా నిర్వహించి వైద్య చరిత్రలో మైలురాయిని సృష్టించింది. సి ఓ పి డి భోన్కియక్టాసిస్ మరియు ఇంటర్ స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐ ఎల్ డి) వంటి చివరి దశ వ్యాధులతో బాదపడుతూ, దీర్ఘకాలికంగా ఆక్సిటన్ లేదా ఎక్మోపై ఆధారపడిన పేసెంట్లు ఇప్పుడు ఊపిరితిత్తుల మార్పిడి ద్వారా తిరిగి చురుకైన, స్వతంత్ర జీవిరాన్ని పొందవచ్చు.. ఈ సందర్భంగా సోమాజీగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ !! స్లీప్ మెడిసిన్, డాక్టర్ విశ్వేశ్వరన్ బి మాట్లాడుతూ.. "అదునాతన ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎక్మో మరియు ఊపిరితిత్తుల మార్పిడి సేవలతో మేము వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించగలుగుతున్నాము. ప్రధాన శస్త్రచికిత్సలను నివారించడంతో పాటు, గతంలో చికిత్స లేని పరిస్థితులలో ఉన్న సిసింట్ల ప్రాణాలను కాపాడగలుగుతున్నాము. క్లిష్టమైన ఉపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారికి సమయానుకూలంగా, అందుబాటు ధరలో సమగ్రమైన చికిత్స అందించి వారికి పునర్జన్మ ఇవ్వడమే మా లక్ష ్యం." అని తెలిపారు.

## ఘనంగా మాదిగల అమరవీరుల దినోత్సవం

భూదాన్ పోచంపల్లి, మార్చి 1 ప్రభాతవార్త




ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల దినోత్సవం గుర్తుగా ఆదివారం రోజున మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్ల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పోతగల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క స్వామి, చెరుకు వెంకటేష్, కుక్క కుమార్, మూటపురం రవి, నల్ల లింగస్వామి, మూటపురం నవీన్, ఒరుగంటి రాజేష్, కుక్క వినోద్, కొండమడుగు అశోక్, కొండమడుగు నరేందర్, ఎర్రవల్ల నరేష్, మూటపురం పరమేష్, కరగల్ల శీను తదితరులు పాల్గొన్నారు.